# న్యూస్-9®

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telegenana@gmail.com www.news9-india.com






# తెలంగాణ జిల్లాల అనుబంధం

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతాం.

**– బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్**



న్యూస్9 రాయపర్తి సెప్టెంబర్ 8: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాయపర్తి మండలం లోని జెడ్పీటీసీ, ఎంపీటీసీ అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేసి సత్తా చాటాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ సూచన మేరకు , సోమవారం మండలంలో బీజేపీ మండలం అధ్యక్షుడు నూనె అనిల్ ఆద్వర్యంలో మండల ప్రవాస్ యోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వివిధ గ్రామాల ఇంఛార్జి లతో చర్చించి ఎన్నికల్లో గెలుపు లక్ష్యం గా కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా పార్టీ సూచనలు సలహాలు అందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలు కానీ హామీలు, మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కిదాదాపుగా రెండేళ్ళ దగ్గరకు వచ్చి నా కూడా ఆ హామీల అమలు లో పూర్తిగా వైఫల్యం చెంది ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మూట కట్టుకుని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్ రెడ్డి సర్కారు భయపడుతోంది అని తెలిపారు.స్థానిక ఎన్నికల ఆలస్యం కావడంతో గ్రామాల్లో నిధులు రాక అభివృద్ధి కుంటు పడిందని దీనికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే భాద్యత వహించాల్సి ఉంటుంది అని అన్నారు.గ్రామాల అభివృద్ధి –ధేశాభివృద్ధి అని గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అధిక శాతం నిధులు కేటాయించి గ్రామాల్లో అభివృద్ధి కి ఖర్చు చేస్తున్నదని తెలిపారు.ఇటీవల ప్రకటించిన జీఎస్టీ స్లాబ్స్ తగ్గింపు వల్ల పేదలు,మధ్యతరగతి, రైతులు, విద్యార్థులు అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కన్నెకంటి క్రిష్ణారెడ్డి, గడ్డం నరేంధర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రావన్,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్, జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్,మండల ఉపాధ్యక్షుడు చిర్ర నాగరాజు,బద్రి నాయక్,గోరంట్ల ప్రభాకర్,మండల మాజీ ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గారె అశోక్,సోడియా సురేష్,బండారి దినేష్,యువమోర్చా నాయకులు జక్కుల సందీప్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులపై న్యాయస్థానాల్లో పోరాడుదాం

**– మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్**



హైదరాబాద్ / స్టేట్ బ్యూరో (న్యూస్ -9 ): హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీ ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తో, బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ హనుమకొండ వరంగల్ జిల్లా బాధ్యులతో సోమవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో యూరియా కోసం, కాళేశ్వరం పై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలపై, బీసీ 42 శాతం రిజర్వేషన్ల కోసం హనుమకొండ చౌరస్తాలో ధర్నా నిర్వహించిన నేపథ్యంలో పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేశారని లీగల్ సెల్ బృందం ఈ సందర్భంగా కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ గులాబీ శ్రేణుల పక్షాన ఎల్లవేళలా బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ పోరాడుతుందని అన్నారు.అక్రమ కేసులకు భయపడబోమని, బీఆర్ఎస్ శ్రేణులకు ఉద్యమాలు కొత్త కావని తెలిపారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించిన ప్రజల తరపున పోరాడుతామని, వారి హక్కుల సాధన కోసం నినదిస్తామని పునరుద్ఘాటించారు.వినయ్ అన్నకు కేసులు,ఉద్యమాలు కొత్త కావని, ప్రతినిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతున్నారని కొనియాడారు.బీఆర్ఎస్ హనుమకొండ, వరంగల్ జిల్లా లీగల్ సెల్ సైతం అద్భుతంగా పనిచేస్తుందని అన్నారు. పార్టీ శ్రేణుల పక్షాన, పేదల పక్షాన లీగల్ సెల్ పోరాడుతుందని తెలిపారు. లీగల్ సెల్ బాధ్యులు సీనియర్ న్యాయవాది తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, వినోద్ కుమార్ కేటీఆర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తోనే వనమా కుటుంబం

- తప్పుడు ప్రచారాలను, వదంతులు నమ్మొద్దు
- ఖండించిన మాజీ మంత్రి వనమా




కొత్త గూడెం/పాల్వంచ, సెప్టెంబర్ 8బీ( న్యూస్ -9): తెలంగాణ రాష్ట్ర సాధనలో తన ప్రాణాలు పణంగా పెట్టిన మహానుభావుడు బీ ఆర్ ఎస్ అధినేత శ్రీ కేసీఆర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ తోనే నా రాజకీయ జీవితాన్ని కొనసాగిస్తానని మాజీ మంత్రి శ్రీ వనమా వెంకటేశ్వర రావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తన పై కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని , పని గట్టుకుని వ్యాప్తి చేస్తున్న వదంతులు నమ్మొద్దనీ వనమా తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు, ఇప్పుడు అధికారంలో లేనప్పటికీ తాను బీ ఆర్ ఎస్ పార్టీలోనే ఉన్నానని వనమా చెప్పారుతాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటాను, మా నాయకులు కేసిఆర్, కేటీఆర్ మాత్రమేనన, వారి నాయకత్వంలోనే పనిచేస్తాను అని చెప్పారు. తాను బిజెపిలో చేరతానని కొన్ని దుష్ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేస్తున్నారు. నేను దీనిని పూర్తిగా ఖండిస్తున్నాననీ వనమా తెలిపారు. నేను కాంగ్రెస్ పార్టీలో గతంలో సుమారు 40 సంవత్సరాలు పని చేశాను. తన రాజకీయ జీవిత చరిత్రలో తెలంగాణ రాష్టాన్ని కేసీఆర్ సాధించిన తీరు ఎంతో ప్రభావితం చేసింది.తెలంగాణ జాతిపితగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కు ఆకర్షితుడనై , కాంగ్రెస్ పార్టీ నుండి కేసిఆర్ , కేటీఆర్ నాయకత్వంలో బీ ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది. నేను బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతాను. కేసీఆర్ లక్ష్యాన్ని, ఆయన వ్యక్తిత్వాన్ని, ఆయన యొక్క గొప్పతనాన్ని నేను దృష్టిలో పెట్టుకొని నేను బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబానికి చెందిన నేను 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో సర్పంచి స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగాను. ఒకేసారి ఎమ్మెల్యే కాలేదు. నాలుగు... ఐదు సార్లు ఎమ్మెల్యేగా, ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేశాను. ప్రజలే నా దేవుళ్ళు, వారికోసం తన చివరి రక్తపు బొట్టు వరకు పని చేస్తాను.వారి కోసమే రాజకీయాల్లో కొనసాగుతూ ఉన్నాను. ఓడిపోయినప్పుడు కృంగిపోలేదు, గెలిచినప్పుడు పొంగి పోలేదు. అను నిత్యం ప్రజలతోనే ఉన్నాను.గెలుపు, ఓటములు నాకు కొత్త కాదు. కొంతమంది కుట్రలు చేసి నన్ను, నా కుటుంబాన్ని అభాసుపాలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వాటిని నమ్మవద్దు. నాకు కేసీఆర్ అత్యున్నత గౌరవాన్ని ఇస్తున్నారు. ఇప్పటికి ఇస్తూనే ఉన్నారు. గత పార్లమెంటు ఎన్నికల సమయంలో ఎంత బిజీ షెడ్యూల్ లో ఉన్నప్పటికీ, పాల్వంచ లోని నా ఇంటికి వచ్చి, నా కుటుంబ సభ్యులతో ముచ్చటించి , యోగ క్షేమాలు అడిగి నా ఆతిథ్యాన్ని స్వీకరించి, మాకు ఆశీస్సులు అందజేశారు.అలాంటి మహానేత, అలాంటి మహానుభావుడు కేసీఆర్ యొక్క ఆదేశాను సారం నేను నడుచుకుంటూ ముందుకు వెళుతున్నాననీ వనమా తెలిపారు . ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ అధికార పార్టీ ఎన్ని కేసులు పెడుతున్నప్పటికీ, ఎన్ని విధాలుగా వేధింపులు చేస్తున్నా ,వాటిని ఎదుర్కొని పార్టీ క్యాడర్ లో మనో ధైర్యాన్ని నింపుతూ పార్టీని ముందుకు తీసుకువెళ్లేందుకు గౌరవ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారు. మా అందరికీ అండగా నిలుస్తున్న కేటీఆర్ బాటలో కొనసాగుతూ, ఎన్ని ఒడిదుడుకులు, ఆటుపోట్లు వచ్చినప్పటికీ నేను టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం, నన్ను నమ్ముకున్న ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ నేను సేవలు అందిస్తున్నాననీ , ఎప్పుడు అందిస్తూనే ఉంటాననీ వనమా తెలిపారు. తాను ఏ దుష్ట శక్తికి భయపడే ప్రసక్తే లేదనీ , వనమా కుటుంబం ఒక రాజకీయ శక్తి.... నేను గతంలో పదిమంది ముఖ్యమంత్రుల దగ్గర పనిచేసిన అనుభవం ఉంది. నాకు అన్ని విషయాలు తెలియనివి కాదు. ఎవరు ఎన్ని విధాలుగా మా కుటుంబం మీద కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారో మాకు తెలియంది కాదు.సమయం వచ్చినప్పుడు అన్ని విషయాలు బయటకు వస్తాయి.కొత్తగూడెం నియోజకవర్గంలోని బీ ఆర్ ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు. వారికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని వనమా భరోసా ఇచ్చారు. మీ వెంట ఉండి ముందు వరుసలో నిలబడి, మీకు ఏకష్టం వచ్చినా నేనున్నాను... మీ వనమా గా ,మీ ఇంటి ముందు వాలుతాను.. మీ కుటుంబంలో ఒక సభ్యుడుగా ఉంటాను. ఇప్పటికీ కొత్తగూడెం నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మాత్రమే దర్శనమిస్తున్నాయనీ వనమా తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకూ ఈ అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూనే ఉంటున్నాయి. కొత్తగూడెం నియోజకవర్గంలో నా ఎవరిని పలకరించిన, ఏ కరెంటు స్తంభాన్ని అడిగిన వనమా చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పకనే చెబుతాయి. కావాలని కొంతమంది పని పాట లేని వాళ్ళు, ఈ నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా గ్రూపు రాజకీయాలు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు.వాటిని కూడా సహించే ప్రసక్తే లేదు, వీటిని ఎదుర్కోవడానికి నేను సిద్ధంగా ఉన్నాననీ వనమా తెలిపారు. భగవంతుడి ఆశీర్వాదం నాకు ఎల్లప్పుడూ ఉంటూనే ఉంది. 40 సంవత్సరాలుగా రాజకీయ జీవితాన్ని కొనసాగిస్తూ, ఇంత వయసులో కూడా నేను, నా కార్యకర్తలు, నాయకులు ప్రజల అండదండలతో వారి యొక్క ఆశీస్సులతో, మద్దతుతో ఇప్పటివరకు ఎలాంటి మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్నాను. అను నిత్యం ప్రజలకోసం పనిచేస్తా, పని చేస్తూనే ఉంటాను. ఈనెల 10వ తేదీన బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన మన జిల్లాలో ఉన్నందున , నేను ఆ కార్యక్రమాల్లో నిమగ్నమై అన్ని మండలాల్లో పర్యటన కొనసాగిస్తూ కేటీఆర్ పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నాను. కానీ ఈ పర్యటన కొన్ని అని వార్య కారణాలవల్ల వాయిదా పడింది. అయినప్పటికీ ఎవరు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు. మళ్లీ త్వరలోనే కార్యక్రమం ఖచ్చితంగా ఖరారవుతుంది. త్వరలోనే తాను కేసీఆర్, కేటీఆర్ తో భేటీ ఉంటుందనీ వనమా తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటున్న అన్ని విషయాలను కేసీఆర్, కేటీఆర్ కి నివేదిస్తాను అని వనమా చెప్పారు. వారి నిర్ణయమే శిరోధార్యం. వారు ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటాను. రాజకీయాల్లో కొనసాగుతూ కొత్త గూడెం నియోజకవర్గంప్రజల మధ్యనే ఉంటారు.తుది శ్వాస వరకూ ప్రజల కోసమే తన రాజకీయ జీవితాన్ని అంకితం చేస్తానని వనమా స్పష్టంగా చెప్పారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com

news9.india  News9India_  news9telugudaily

# నడికూడ లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే చల్లా జన్మదిన వేడుకలు...



పరకాల సెప్టెంబర్ 8 ( న్యూస్-9): పరకాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జన్మదిన సందర్భంగా నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) ఆధ్వర్యంలో నడికుడ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి,పండ్ల పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చందు మాట్లడుతూ పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృధి చేసిన నాయకుడు, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, నాయకుడన్న పదానికి నిలువెత్తు రూపం, నేటి యువతరానికి ఆదర్శం, రాజకీయాల్లో మచ్చ లేని జనహృదయ నేత అని,కార్యకర్త కి అపద అంటే నేను ఉన్నా అంటూ అండగా ఉండే నాయకుడు అని కొనియాడారు ఈ సందర్భంగా నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ తరుపున మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి , సమన్వయ కమిటీ సభ్యులు నందికొండ జైపాల్ రెడ్డి , మచ్చ రవీందర్ , సుధాటి వెంకటేశ్వర్ రావు ,నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు ,మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి , రావుల కిషన్ ,మండల యూత్ నాయకులు ముస్కె రాము ,గుడికంధుల శివ ,దురిశెట్టి వెంకటేష్ , తిప్పర్తి ప్రశాంత్ రెడ్డి ,బియ్యాలా ప్రశాంత్ రావు ,కౌకొండ మాజీ ఎంపీటీసీ మేకల సతీష్ ,రాయపర్తి మాజీ సర్పంచ్ రావుల సరితరాజిరెడ్డి ,ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల అధ్యక్షలు డైగ రాజు ,తోగరు శ్రీనివాస్ , ఇల్లందుల నాగరాజు యూత్ నాయకులు నాయకులు నారగాని రాకేష్ ,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి.

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరకాల తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేత..,
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్..



పరకాల సెప్టెంబర్ 8 ( న్యూస్-9): తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ అన్నారు. సోమవారం పరకాల ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ విజయలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు సందర్భంగా బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8158 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో ఉంది అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ బకాయిలు విడుదల కాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న కూడా ఇప్పటివరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నియమించలేదు అన్నారు.పరకాల పట్టణంలో ఎస్సీ సాంఘిక సంక్షేమ బాయ్స్ హాస్టల్ ను నిర్మించాలన్నా.రు అదేవిధంగా పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ ప్రభుత్వ కాలేజీ ప్రెసిడెంట్ అజయ్ ఉపాధ్యక్షుడు సిద్దు విష్ణువర్ధన్ అరుణ్ పాల్గొన్నారు.

# జాతీయస్థాయి యోగాసనా పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



కమలాపూర్ సెప్టెంబర్ 08 (న్యూస్ 9): సెప్టెంబర్ 5 నుండి 9వ తేదీలలో నిర్మల్ పట్టణంలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగాసనా ఛాంపియన్షిప్ లో ఫార్వర్డ్ బెండ్ విభాగంలో హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థి నక్క సమన్విత్ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి గోల్డ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్ సాధించడంతో పాటు విజయవాడలో జరిగే జాతీయస్థాయి యోగాసనా పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ డా. అనిత తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ డా.అనిత,ఉపాధ్యాయుల బృందం శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజు పర్యవేక్షణలో మరింత శ్రమించి జాతీయస్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని పాఠశాల ప్రిన్సిపాల్ డా. అనిత ఆకాంక్షించారు. సమన్విత్ ప్రదర్శన పట్ల వారి తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కామాఖ్య దేవిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా దంపతులు..



పరకాల సెప్టెంబర్ 8 ( న్యూస్-9): అస్సాంలోని గౌహతిలో నీలాచల్ పర్వతంపై కొలువైన కామాఖ్య దేవి అమ్మవారిని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని వేడుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ. తన పుట్టినరోజు శక్తిపీఠాలలో ఒకటైన, స్త్రీ శక్తి స్వరూపమైన కామాఖ్య వరదాయిని అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

# పరకాలలో తాయత్తుల పేరుతో ఘరానా మోసం..

- 25 ఏళ్లుగా పరకాల లో ఈ తాయత్తుల దందా కొనసాగిస్తున్న ఓ వ్యక్తి..
- అమాయకపు జనాలకు ఏరా వారిని నిలువు దోపిడీ..
- తాయత్తు మహిమతో 300 వందలకు 35 రోగాలు మాయం బూటకపు ప్రచారం..
- బుధ, ఆదివారాల లో ఆ వ్యక్తి ఇంటి ఎదుట అమాయకపు జనాల క్యూ లైన్...
- వారానికి 50 వెయ్యిల టర్నోవర్...



పరకాల సెప్టెంబర్ 8 ( న్యూస్-9): పిల్లలు పుట్టకున్న, ఇంటిలో ఆర్థిక సమస్యలు ఉన్న, ఆరోగ్య సమస్యలు ఉన్న 300 'రూ" 35 రోగాలు నయం చేస్తున్న తాయత్తు మహిమ అంటూ పరకలలో జోరుగా ప్రచారం కొనసాగుతుంది. పరకాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో పరకాల అంబాల ప్రధాన రహదారి పక్కన ఒక గృహంలో ఒక వ్యక్తి బుధ, ఆదివారాలలో ప్రతి సమస్యకు ఒక తాయత్తు అంటూ ఒక్కొక్కరి దగ్గర 300, 400 వసూలు చేస్తూ అమాయక ప్రజలను మోసం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సంవత్సరాలకు సంవత్సరాలు కష్టపడి లక్షలు ఖర్చుపెట్టి ఎంబిబిఎస్ ఎండి చేసిన వైద్యులకు అంతుచిక్కని రోగాలు సైతం ఆ తాయత్తుతో మాయమైతాయని ప్రచారం చేసుకోవడంతో పరకాల ప్రాంతమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా బుధ ఆదివారాలు కారులో వచ్చి తాయత్తు కట్టుకుంటున్న వైనం పరకాలలో కనపడుతుంది. వారానికి రెండు రోజులు 400 నుండి 500 మంది తాయత్తు కోసం క్యూ లైన్ లో వెయిట్ చేస్తున్న వైనం మూఢనమ్మకాలకు ఆజ్యం పోస్తుంది. పరకాల నడి ఒడ్డున తాయత్తు మహిమతో ఈ ఘరానా మోసం చేయడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. తాయత్తు మహిమ ఏంటి అసలేం జరుగుతుందిలి.. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ప్రజల నాడి పాయింట్లను ఆసరాగా చేసుకొని సదరు వ్యక్తి వారి దగ్గర 300. "రూ" 400 తీసుకొని ఒక సెంటు తో పాటు చేతిలో పెట్టి ప్రతిరోజు సాయంత్రం మీ ఇంటిలో ఊదు వేసుకుంటే సకల రోగాలు నయం అవుతాయని చెప్తారు. వారం వారం రావాలని చెప్పడంతో ఆ వ్యక్తి వారి దగ్గరికి నెలకు నాలుగు రోజులు వస్తారు. ఒక వ్యక్తి నుండి అతగాడికి వేల ఆదాయం లభిస్తుంది. తగ్గలేదు అంటే ఇంకా రెట్టింపు చేసి పూజించిన నిమ్మకాయలను ఇస్తూ వారిని మభ్యపెట్టి అధిక డబ్బులు వసూలు చేస్తూ ఉంటాడు.పరకాల నడిబొడ్డున తాయత్తు మహిమ ఘరానా మోసం జరుగుతుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు ప్రజలం నుండి పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి.. అందరికీ తెలిసిన విషయమే నన్ను ఎవరేం చేయరు అనే ధైర్యంలి. పరకాల తాయత్తు కడుతున్న వ్యక్తి కుమారుడు నన్ను మా తండ్రిని ఎవరు ఏం చేయలేరు అందరికీ తయత్తుల కట్టేది తెలిసిన విషయమే నేను గత 50 సంవత్సరాలు నుండి పరకాలలో తాయత్తు లు కడుతున్నానని చెప్పడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన

## - రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ



మెదక్.సెప్టెంబర్ 8.( న్యూస్ -9 ): పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగిస్తుంది మంత్రి సకల సౌకర్యాలతో మోడల్ స్కూల్ ను తీర్చిదిద్ది విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే దిశగా అడుగులు మోడల్ స్కూల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి చెందిన మంత్రి 28 కోట్ల 45 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు టేక్మాల్ మండలంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో 20 కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రోడ్లకు శంకుస్థాపనలు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని8 కోట్ల 45 లక్షలు రూపాయల వ్యయంతో బి.టి రహదారులకు శంకుస్థాపనలు. రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహ పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగిస్తుందని, మోడల్ పాఠశాల మరియు కళాశాలకు మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. టేక్మాల్ మండలంలో విజయవంతంగా కొనసాగిన రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి పర్యటన సోమవారం టేక్మాల్ మండలంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ టేక్మాల్ మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా దానోర గ్రామంలో రూ.400.00 లక్షలు అంచనా వ్యయంతో మెదక్ జిల్లాలో కొత్తపల్లి నుండి చింతకుంట వరకు రోడ్డు ను, టేక్మాల్ ధనురా రోడ్డు 300 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పటిష్టపరుచుటకు శంఖుస్థాపన అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ఎన్ టి ఎఫ్ డి ఎఫ్ నిధులతో 5.19 కోట్ల రూపాయల వ్యయంతో ఎల్లుపల్లి తాండ మొరవని కుంట తండా యోగ్యతాండమీదుగా ఆర్ అండ్ బి రోడ్డు టు ఎల్లుపేట ఎక్స్ రోడ్ వరకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మోడల్ స్కూల్ ను పరిశీలించారు. మోడల్ స్కూల్ మౌలిక వసతులపై సంబంధిత జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఉపాధ్యాయులతో సంప్రదింపులు జరిపి, కంప్యూటర్ ల్యాబ్ వెంటనే ప్రారంభించాలని, మీకు కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తదుపరి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 326 లక్షల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకటాపూర్ తండా వరకు బిటి రోడ్డు, రహదారులు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో నార్సింగి నుండి శంకరంపేట వరకు 1300 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, ఆర్ అండ్ బి ఈ.ఈ సర్దార్ సింగ్, పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, ట్రైబల్ వెల్ఫేర్ డి ఈ భాషా వివిధ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తు లను వెంటనే పరిష్కరించాలి..



జనగామ సెప్టెంబర్ 08 (న్యూస్-9): కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బెన్షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి 55 దరఖాస్తులను స్వీకరించారు.లింగాల ఘన్పూర్ మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన చర్ల పెల్లి స్వప్న తన దరఖాస్తు అందిస్తూ తన భర్త రమేష్ తో 7 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, ఇద్దరు పిల్లలు ఉన్నారని, వరకట్నం ఇచ్చిన అదనంగా డబ్బులు కావాలని వేధిస్తూ తన పిల్లలను తనను తీసుకువెళ్లడం లేదని తనకు న్యాయం చేయాలని దరఖాస్తు అందించారు.తరిగొప్పుల మండలం తరిగొప్పుల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి మరియ తనకు బోదకాలు పింఛన్ మంజూరు అయినదని ఇటీవల నిలిపివేసినందున చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందించారు.చిల్పూర్ మండలం ఫత్తేపూర్ గ్రామానికి చెందిన జాటోత్ వెంకట్ తన దరఖాస్తు అందిస్తూ తాను నిరుపేద అయినందున తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, ఇంటిపై నుండి కరెంటు వైర్లు వెళ్లుతుండడం వలన నిర్మించుకోలేకపోతున్నానని వైర్లు తొలగింప జేస్తే ఇంటిని నిర్మించుకుంటానని దరఖాస్తు అందించారు.జనగామ మండలం సిద్ధంకి గ్రామానికి చెందిన పెద్ద పాటి సామ్యూల్ తన దరఖాస్తు అందిస్తూ పి లక్ష్మమ్మ వద్ద 24/%ూ%/4 సర్వే నెంబర్ ధరణి వచ్చిన దగ్గర నుండి కనిపించడం లేదని దయచేసి ఆన్లైన్లో ఆ సర్వే నెంబర్ను ఎక్కించాలని దరఖాస్తు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజలు అందించిన దరఖాస్తులన్నిటిని సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ గ్రీవెన్స్ డే లో జనగామ, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్, వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన రావుల శ్రీధర్ రెడ్డి



మనం న్యూస్ రాయపర్తి సెప్టెంబర్ 8: మండలంలోని జగన్నాథ పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వద్దేపల్లి మల్లయ్య, గుండెపోటుతో మరణించగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, రావుల శ్రీధర్ రెడ్డికి తెలియజేయగా తక్షణమే స్పందించి 5000 రూపాయలఆర్థిక సహాయాన్ని అందజేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్, తాజా మాజీ ఉపసర్పంచ్ బద్దం లక్ష్మి యాకుబ్ రెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షులు కందుకూరి కృష్ణ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్య నాయక్ గుగులోత్ మంగులాల్, గుగులోత్ వెంకటేష్ స్థానిక నాయకులు గాడి పెల్లి రవి ,సిగ యాకయ్య, గుగులోతు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆయన రూటే ప్రత్యేకం

- పదవీ విరమణను సేవా వేదికగా మార్చుకున్న డాక్టర్ ప్రభు దయాల్
- హంగు ఆర్భాటాలు వద్దు - సహాయం చేయడమే ఆనందం



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో సెప్టెంబర్ 08(న్యూస్ -9): కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వర్తించి, ఇటీవలే (31-08-2025) పదవీ విరమణ చేసిన డాక్టర్ ప్రభు దయాల్ తన జీవన విధానంతో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. పదవీ విరమణ వేడుకలలో హంగు ఆర్భాటాలకు దూరంగా ఉండి, అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వడమే అసలు సంతోషమని ఆయన నమ్మకం. స్వస్థలంలో మానవత్వపు స్పర్శ తన స్వగ్రామమైన ఇల్లందులో ఒక బీద విధవరాలి గృహనిర్మాణానికి స్వయంగా సహాయం చేశారు. ఇటీవల అక్కడికి వెళ్లి గృహ నిర్మాణ పురోగతిని పరిశీలించి, ఆ మహిళకు నూతన వస్త్రాలు బహుకరించారు. పదో తరగతి చదువుతున్న ఆమె కుమారునికి పూర్తి స్టడీ మెటీరియల్ అందించి, "చదువే మన తలరాతను మార్చగలదు. చదువుకు మించిన సంపద మరొకటి లేదు" అని ప్రోత్సహించారు. విద్యారంగంలో అడుగడుగునా ముద్ర తన ఉద్యోగ జీవితమంతా డాక్టర్ ప్రభు దయాల్ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికే అంకితం చేశారు. ఆయన ప్రోత్సాహంతో అనేకమంది ఉన్నత విద్యార్హతలు సాధించి, జిల్లా స్థాయిలో అధికారులు, ఉపాధ్యాయులుగా స్థిరపడ్డారు. వేతనంలో కొంత - సమాజానికి కానుక తన వేతనంలో ఒక భాగాన్ని తప్పనిసరిగా సామాజిక సేవకే వినియోగిస్తూ పేదవారికి చేయూతనిచ్చారు. అవసరంలో ఉన్నవారికి తోడ్పాటు అందించడం ద్వారా లభించే సంతృప్తి డబ్బుతో కొలవలేనిది అని ఆయన నమ్మకం. కుటుంబం నుంచి సహకారం ఈ సేవా మార్గంలో ఆయనకు కుటుంబ సభ్యులు అండగా నిలవడం మరింత ఆనందకరమని చెబుతున్నారు. "నాకు సాధ్యమైనంత వరకు ఇదే మార్గంలో కొనసాగుతాను" అని ఆయన స్పష్టం చేస్తున్నారు. ఆదర్శంగా నిలిచిన ఇల్లందు ముద్దుబిడ్డ పదవీ విరమణ తర్వాత కూడా సామాజిక స్పృహతో సేవా కార్యక్రమాల్లో కొనసాగుతున్న డాక్టర్ ప్రభు దయాల్ గారి రూటే నిజంగా ప్రత్యేకం. ఆయన జీవన విధానం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం.

# గురుకులం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి..

- విద్యార్థినిల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు...
- మంచినీటి కొరత పై వచ్చిన కథనాలకు స్పందించిన ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు



పరకాల సెప్టెంబర్ 8 ( న్యూస్-9): గురుకులం విద్యార్థులకు మంచినీటి కొరత అంటూ వచ్చిన కథనాలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరకాల పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న ఆత్మకూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలను సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు తనిఖీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులంలో ఉన్న విద్యార్థినిలకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని విద్యార్థినిల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదు అని కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అంతరం రికార్డులను పరిశీలించి విద్యార్థినీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారుఅనంతరం విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలను కూరగాయలను పరిశీలించి నాణ్యత పరిణామాలతో ఉన్న కూరగాయలను తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం మంచినీటి కొరత గంట పాటు జరిగింది వాస్తవమని కొత్త అటెండర్ రావడం వలన వారికి మోటారు గురించి తెలవక గంటపాటు విద్యార్థినిలకు ఇబ్బందులు జరిగింది వాస్తవమేనని అన్నారు. పాఠశాల లొ 592 విద్యార్థులు ఉండి 52 గదులు మాత్రమే ఉన్నాయని పిల్లలకు ఇబ్బంది అవుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని ప్రిన్సిపాల్ కు ఎంపీడీవో హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలల ద్వారా మెరుగైన విద్యా ప్రమాణాలు సాధ్యం కలెక్టర్

- ఇందిరమ్మ గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి
- ఈవారం 378 లబ్ధిదారులకు 03 కోట్ల 88 లక్షల రూపాయలు ఎకౌంట్లో జమలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



న్యూస్ 9, సెప్టెంబర్8, ఆందోల్ రిపోర్టర్ అశోక్: మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో దన్నురా గ్రామంలో కలెక్టర్ రాహుల్ రాజ్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి నీపరిశీలించారు. మండలంలో 474 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా వివిధ దశలలో పురోగతిలో ఉన్నవని తెలిపారు. త్వరితగతిన ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఒడి ఒడిగా బిల్లులు మంజూరు అవుతున్నాయి అని తొందరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వారంలో జిల్లా వ్యాప్తంగా ఈ వారం 378 లబ్ధిదారులకు గాను 3 కోట్ల 88 లక్షలు బిల్లులు జమ చేయడం జరిగింది అన్నారు , ఇల్లు బేస్మెంట్ లెవెల్ కు వస్తే లక్ష రూపాయలు, రూఫ్ లెవెల్ మరొక లక్ష, స్లాబ్ పూర్తి చేసుకుంటే రెండు లక్షలు, పరిపూర్ణంగా ఇల్లు పూర్తయిన పక్షంలో లక్ష రూపాయలు మొత్తం 05 లక్షలువిడతల వారీగా ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు ముందుగా అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి నాణ్యతలో రాజీ పడకుండా మెనూ అందించాలని అన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు. హాజరు శాతం పెరగాలని, ప్రతి ఒక్కరూ పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు.

# లంబాడీలపై దుష్ప్రచారాలు మానాలి.

- ఎల్ జేఏసీ నాయకులు..



తరిగొప్పుల సెప్టెంబర్ 8(న్యూస్ 9): సోమవారం తరిగొప్పుల మండల కేంద్రంలో మండల నాయకుడు జుమ్లాల్ నాయక్ ఆధ్వర్యంలో ఎల్ జేఏసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్ జేఏసీ జిల్లా కన్వీనర్ భిక్షపతి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,మాజీ ఎంపీ సోయం బాబురావు సుప్రీంకోర్టులో ఎస్టీ జాబితా నుంచి లంబాడీ(బంజారా)లను తీసివేయాలని కేసు వేసిన నేపథ్యంలో సుప్రీంకోర్టు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. బ్రిటిష్ పరిపాలన కాలంలోనే 1871లోని క్రిమినల్ ట్రైబ్స్ ఆక్ట్ లోని లంబాడీలను గిరిజనులుగా గుర్తించారని తర్వాత కాలంలో నిజాం పరిపాలనలో జనగణన జరిగినప్పుడు లంబాడి బంజారాలను గిరిజన జాబితాలో ఉన్నారని, వారికి వాటి సంబంధించి పూర్తి ఆధారాలు ఉన్నాయని భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడే నాటికి మద్రాసు రాష్ట్రంలో నుండే లంబాడీల ఎస్టీ స్టేటస్ ని కొనసాగించడం కోసం దీనిపై రాజ్యాంగ బద్దంగా 342 ఆర్టికల్ ద్వారా,భారత చట్టం 108/1976 (సరిహద్దులను చెరిపివేసే) ద్వారా అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ గిరిజన జాబితాలో చేర్చడం జరిగిందన్నారు . ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో కొంతమంది రాజకీయ లబ్ది కోసం కుట్రలు చేస్తున్నారని అవస్తవాలను ప్రచారం చేస్తే వారికి తగిన బుద్ధి చెప్తామని, ఈ విషయాల పైన రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా, హైదరాబాద్ కేంద్రంగా లంబాడీల సింహగర్జన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అంతేకాక మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో అదాలత్ టాను నాయక్ విగ్రహం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహిస్తున్న శాంతి ర్యాలీ కి పెద్ద ఎత్తున లంబాడీ సోదరులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ లు కొర్ర రాజేందర్ నాయక్, ధారావత్ రాజు నాయక్, నాయకులు జుమ్లాల్ నాయక్, భూక్యా రవి నాయక్, జయరాం నాయక్, భీమా నాయక్, ధనుష్ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడికి ఘనంగా సన్మానం.



మహాదేవపూర్, సెప్టెంబర్ 8,(న్యూస్ 9): జిల్లాస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులు గా అవార్డు అందుకున్న సూరారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెతుకు పురుషోత్తం రెడ్డి ని సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూలతో స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు జరుపుల రవీందర్, పల్నాటి సతీష్, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, సి హెచ్. కవిత, పి. కార్తీక్, డి. మనోహరదేవి,వి. మేరీబాయి, వి. సునీల్, ఎం. చంద్రమౌళి, జి. నగేష్, టి. గోపికృష్ణ, రామన్న, సి ఆర్ పి. రాజయ్య విద్యార్థి ని విద్యార్థులు పాల్గోన్నారు,

# కాళోజీ పురస్కార గ్రహీత రమాదేవిని సన్మానించిన కొలిపాక సతీష్



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 8,(న్యూస్-9): కాళోజీ పురస్కార గ్రహీత నెల్లుట్ల రమాదేవిని కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజక వర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లికి చెందిన నెల్లుట్ల రమాదేవికి కాళోజి పురస్కారం రావడం హర్షించదగ్గ విషయమని, రమాదేవి కార్టూనిస్ట్ తో పాటు అనేక పుస్తకాలు రచించి వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు అలాగే వారు గతంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం సినారె సాహిత్యం తో పాటు అనెక అవార్డులు పొందారు నేడు కాళోజి పురస్కారం అవార్డు ఘనపూర్ పట్టణ కేంద్రానికి చెందిన రమాదేవికి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అవార్డు ప్రకటించిన తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు కొలిపాక సతీష్ తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకల మల్లేష్.మామిడ్ల శ్రీనివాస్.నీల రాములు.షేక్ జానీ.జంపాల శ్రీకాంత్. పొన్న మధు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పరకాల లో ఘనంగా జనహృదయనేత చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు..



పరకాల సెప్టెంబర్ 8 ( న్యూస్-9): పరకాల మాజీ శాసనసభ్యులు జనహృదయనేత చల్లా ధర్మారెడ్డి జన్మదినం పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పరకాల పట్టణ కేంద్రంలో ఉదయం శ్రీ భవానీ సమేత కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.బస్టాండ్ కూడలిలో బాణాసంచా కాల్చి కేక్ కటింగ్ చేసి ఘనంగా వారి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.అనంతరం స్థానిక ప్రభుత్వ దవాఖానలో రోగులకు బ్రెడ్ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది..ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డికి బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు ,నాయకులు,మహిళనాయకురాళ్లు,యూత్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# యూరియా పంపిణీకి అదనపు కేంద్రాలు వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి



హైదరాబాద్ స్టేట్ బ్యూరో (న్యూస్ -9 ): రైతులు యూరియా కోసం పడిగాపులు పడాల్సిన రోజులు తగ్గుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిర్ణయం తీసుకుంది. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆదేశాల మేరకు యూరియా పంపిణీకి అదనపు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వ్యవసాయశాఖ ప్రకటించింది.వ్యవసాయశాఖ డైరెక్టర్ బి. గోపి మాట్లాడుతూ.. యూరియాను పక్కదారి పట్టకుండా పకడ్బందీగా రైతు వేదికల ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేట్ కలిపి 12 వేల యూరియా విక్రయ కేంద్రాలు ఉన్నప్పటికీ, ఎక్కువ మంది రైతులు ప్రభుత్వ కేంద్రాల వద్దనే కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతుండటంతో రద్దీ పెరుగుతోందని ఆయన చెప్పారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అదనంగా రాష్ట్రవ్యాప్తంగా 500 రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గోపి వెల్లడించారు. ఇప్పటికె పలు జిల్లాల్లోని రైతు వేదికల వద్ద రైతులకు యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా పంపిణీపై మంత్రి నాగేశ్వర్‌రావు ఆదేశాలతో ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ మానిటరింగ్ చేస్తోందని.. రైతులు గంటల తరబడి క్యూలలో నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, సిబ్బందికి సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సీజన్ వరకే రైతు వేదికల్లో యూరియా పంపిణీ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ఉప్పల్ హై స్కూల్‌కు బీరువాలు బహూకరణ



కమలాపూర్ సెప్టెంబర్ 08 న్యూస్ 9: కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన జక్కుల నవీన్ ఇటీవల తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో ఫీల్డ్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించాడు. ఉద్యోగం సాధించిన సందర్భంగా జక్కుల నవీన్ తను చదువుకున్న పాఠశాలకు సాయం అందించాలనే సంకల్పం తో జక్కుల ఐలయ్య - సుశీల జ్ఞాపకార్థం రెండు బీరువాలను పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం జ్ఞానాన్ని అందించిన పాఠశాలకు సాయం అందించడం గొప్ప విషయం అని నవీన్ ఉద్యోగ పరంగా గొప్ప స్థాయిలో ఉండాలని కోరుకుంటూ అభినందనలు తెలిపారు. నవీన్ చేసిన మంచి పనికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జక్కుల కొమురయ్య,జక్కుల రాజు,అలుగు రాజు,పింగిలి వినయ్, మొండెద్దుల పవన్ కళ్యాణ్, పసునూటి రాణా ప్రతాప్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



న్యూస్ 9 సెప్టెంబర్ 04 భీమదేవరపల్లి: మండలస్థాయి ఉపాధ్యాయ దినోత్సవం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మండలానికి చెందిన 12 మంది ఉత్తమ ఉపాధ్యాయులు పి.ప్రభావతి ,ఎస్.ప్రసాద్, ఏ వెంకటేశ్వర్లు, ఏ రవీందర్, కె సీతాలక్ష్మి, ఎం సునీత, పి సుమలత ,ఆర్ సునీత, టి భార్గవి, డి స్వరూప, కె యాదగిరి, ఎస్ రఘుబాబు , ఎంఈఓ సునీత రాణి ,ఎంపీడీవో వీరేశం చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, అవార్డులు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అవార్డులు రావడం తమకు ఎంతో సంతోషం గా ఉందని, తమపై మరింత బాధ్యత పెంచాయని తెలిపారు.

# మాలలకు జరుగుతున్న అన్యాయంపై ఎమ్మెల్యేలు అసెంబ్లీలో చర్చించాలి

- రాష్ట్ర ప్రభుత్వం మాలలకు న్యాయం చేయాలి..
- శాంతియుతంగా నిరసన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి కాంగ్రెస్ నేతలకు వినతి పత్రం అందజేత..



పరకాల సెప్టెంబర్ 8 ( న్యూస్-9): జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాల మహానాడు పరకాల నియోజకవర్గ ఇన్చార్జి పరకాల పట్టణ అధ్యక్షులు బండారు గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనుకు వినతి పత్రం అందజేయడం జరిగింది. సందర్భంగా బండారు గిరి ప్రసాద్ మాట్లాడుతూఎస్సీ వర్గీకరణలో భాగంగా గ్రూప్ 3 లో ఉన్న 26 కులాల మాలలకు అన్యాయం చేసే విధంగా ఉన్న జీవో 99 లో భాగమైన ఎమ్మెల్యేలను ఇట్టి జీవో 99 పై పునరాలోచన చేసి అసెంబ్లీలో చర్చించి మాలలకు న్యాయం చేయాలని దానిలో భాగంగా ఈరోజు శాంతియుతంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిలో భాగంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అందుబాటులో లేని సందర్భంగా కాంగ్రెస్ నేతలకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నరసింహస్వామి,జిల్లా నాయకులు పసుల లక్ష్మీనారాయణ,గీసుకొండ మండల అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్,ఆత్మకూరు మండల ఉపాధ్యక్షులు న్యాతకాని వనం, మాల మహానాడు నాయకుడు దుబాసి వెంకటస్వామి,జిల్లా నాయకులు తుప్పరి నర్సింగా రావు, పరకాల పట్టణ మాల మహానాడు ఉపాధ్యక్షులు బండారి నాగార్జున,అంకేశ్వరపు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి సమక్షంలో భారీ చేరికలు



హైదరాబాద్, సెప్టెంబర్ 8: ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో ఎదురులేని శక్తిగా కాంగ్రెస్ మారుతోంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరుగుతున్న నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లో చేరుతున్నారు. తాజాగా సోమవారం నాడు గాంధీ భవన్ లో ఉప ముఖ్యమంత్రి సమక్షంలో టీఆర్ఎస్ కు చెందిన 70 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరాయి. వీరందరికీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో జరగుతున్న అభివృద్ధి, సామాన్యులకు సైతం అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరుతున్నట్లు వారు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలు, రైతులకు రుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరావు, ఆత్మా కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వర రావు, బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, పైడిపల్లి కిషోర్, నూతి సత్యనారాయణ, వడ్డే నారాయణ రావు, వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలి.

- వ్య. కా. సం. నేత ధనుంజయ నాయుడు డిమాండ్



సూర్యపేట సెప్టెంబర్ 8 (న్యూస్ -9): సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని రూపొందించి సమర్ధవంతంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం అద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి 2 లక్షల 70 వేల కోట్లు కేటాయించి సంవత్సరంలో 200 రోజులు పని కల్పించి రోజుకు 700 రూపాయల కూలీ ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని పని ప్రదేశాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన కోరారు. బీసీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలపైన మరియు మహిళల పైన దాడులు అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు జరిపి వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం తక్షణమే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు మాట్లాడుతూ: సామాజిక పెన్షన్లు 4 వేలకు అలాగే వికలాంగుల పెన్షన్లు 6000 రూపాయలకు పెంచాలని అర్హత కలిగిన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని 50 సంవత్సరాలు పైబడిన వ్యవసాయ కార్మికులకు నెలకు 6000 రూపాయల పెన్షన్ అందించాలని పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్నవారికి పట్టాలు ఇవ్వాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 6 లక్షల రూపాయలు మంజూరు చేయాలని అలాగే ప్రమాదవశాత్తు మరణించిన వ్యవసాయ కార్మికులకు 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం నాయకులు నీలం నాగభద్రం పిల్లి శ్రీనివాస్ కొమరరాజు వెంకట్ మాతంగి సైదులు, మొలుగూరి కోటయ్య గండు ధనమ్మ జయసుధ ఎం సాయి వెంకన్న బస్తా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సరిపడ సప్లై చేయాలి.

- వర్షంతో నష్టపైన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి.
- అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంది రామయ్య



సెప్టెంబర్ 08 రామగుండం న్యూస్ 9: అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యు కె ఎస్) జిల్లా కార్యవర్గం పెద్దపల్లి జిల్లా కమిటి ఆధ్వర్యంలో కలెక్టర్ రేట్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏ ఐ యు కె ఎస్ రాష్ట్ర ఉపాధ్యకుడు నంది రామయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరకు ఎరువుల దుకాణాలుముందు ,కో-ఆపరేటివ్ సొసైటీల ముందు రైతులు బారులు తీరి నిలబడుతున్నారని. ఎన్నో రోజుల నుండి ఎదురుచూసినా యూరియా అందటం లేదు. కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి పాలకులు యూరియాను సరియైన సమయం లో అందించాల్సిన కోట అందించలేదు. రాష్ట్రానికి కేటాయించిన కోట 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాకు గాను కేవలం 5.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే ఇవ్వగలిగినారు. 3లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పడిందని. ఫలితంగా రైతులకు వేసుకున్న పంటలకు సకాలంలో యూరియాను అందించక పంటలు నష్టపోతామని రైతులు భావించి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని. నెలల కొద్ది దురుచూస్తున్నప్పటికీ యూరియా అందించకపోవడం అనేది కేంద్ర ప్రభుత్వం యొక్క వైఫల్యంగా మేము భావిస్తున్నాం. ఇప్పటికైనా యూరియాను అందించి రైతులను ఆదుకోవలసినదిగా కోరారు అదేవిధంగా ఈ మధ్యలో కురిసిన అతివృష్టి వలన రాష్ట్రంలో 13 జిల్లాల్లో రైతులు పంట నష్టపోయిన పరిస్థితి ఏర్పడినది. వేసుకున్న పంట నీటి పాలు కావటం, పొలాల్లో ఇసుకమేటలు వేయటం రైతాంగానికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తున్నదని. అందువలన రైతుల కు నష్టపరిహారంగా 50వేల రూపాయలను ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు డిమాండ్స్: 1) తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుండి కేటాయించిన యూరియా 3 లక్షల మెట్రిక్ టన్నుల కొరతను తీరుస్తూ వెంటనే మొత్తం యూరియాను ఇవ్వాలి .2) ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రాష్ట్ర రైతాంగానికి ఎకరాకు 50వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి.3) అమెరికా భారత్ పరస్పర ఒప్పందాల్లో భాగంగా వ్యవసాయంపై ప్రభావం వేసే విధంగా అమెరికా పత్తి దిగుమతిపై ఎత్తివేసిన 11% సుంకాలను పునరుద్ధరించాలి .4) పత్తి పంట కనీస మద్దతు ధరను రూ 10075 /- ప్రకటించాలి. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరలు సి2ం50% ప్రకారం నిర్ణయించాలి.5) నూతన వ్యవసాయ మార్కెట్ విధాన చట్టాన్ని రద్దు చేయాలి.6) పోడు భూముల సాగుదారులకు పట్టాలిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మడి వెంకన్న సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా నాయకులు తీగుట్ల రామయ్య బుదారపు దేవయ్య టి యు సి ఐ జిల్లా అధ్యకుడు తోకల రమేష్ కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు ఆడెపు శంకరన్న పోల్లూరి భూషణం కట్ట తేజేశ్వర్ కాల్వల రాయమల్లు బరుపతి మల్లయ్య చిలుక శంకర్ నాని సునీత ఉల్లవ్వ లతో దితరులు పాల్గొన్నారు.

# అన్నారం బ్యారేజ్ వద్ద నాటు పడవ బోల్తా.

- ఒకరి గల్లంతు. మరొకరు సురక్షితం.

మహాదేవపూర్. సెప్టెంబర్ 8,(న్యూస్ 9): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అన్నారం (సరస్వతి )బ్యారేజ్ వద్ద నాటు పడవ గల్లంతైయ్యింది. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు మహారాష్ట్ర సిరోంచ తాలూకా మండలాపురం కు చెందిన గడ్డం వెంకటేష్, కృష్ణ స్వామి లు ఇద్దరు కలిసి మంచిర్యాల జిల్లా పొక్కురులో చేపలు పట్టడానికి నాటుపడవను కొనుగోలు చేసినారు. అదే నాటు పడవ ద్వారా ఇద్దరు కలిసి గోదావరీ నది మీదుగా మహారాష్ట్ర కు వెళుతున్న క్రమంలో అన్నారం (సరస్వతి )బ్యారేజ్ వద్దకు చేరుకున్నారు పదకొండవ గేటు వద్దకు చేరుకోగానే అక్కడ నీటి ప్రవాహం తీవ్రంగా ఉండడంతో నాటు పడవ రివర్స్అయి బోల్తా పడింది, అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు నీటమునిగారు. ఇందులో ఒకరు గడ్డం వెంకటేష్ గల్లంతు కాగా కృష్ణ స్వామి సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నాడు. గల్లంతైన గడ్డం వెంకటేష్



కోసం గాలిస్తున్నట్లు సమాచారం.

# వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం

- జీవో 99 ని రద్దు చేయాలి.
- అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.
- జాతీయ మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జి జనగాం రవి

వెంకటాపూర్ సెప్టెంబర్ 8 (న్యూస్ 9): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని జాతీయ మాల మహానాడు ములుగు నియోజకవర్గ ఇన్చార్జి జనగాం రవి అన్నారు. ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తరుణంలో పోలీసుల అక్రమ అరెస్టు చేసి స్టేషన్కు తరలించడం ఎంతవరకు సమంజసం అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జీవో 99 ని రద్దు చేసి రోస్టర్ విధానంలో 22 నుంచి 16కు తగ్గించాలని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గ ఎమ్మెల్యేలకు మాలలకు జరిగిన అన్యాయాన్ని చెప్పడానికి చేస్తున్న ప్రయత్నం అడ్డుకోవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మాలలకు అన్యాయం జరిగితే రాబోవు కాలంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఘాటుగా అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా నాయకులు అంబటి




నరసయ్య, జనగాం సమ్మరావు, గుర్రం రమేష్, పొనగంటి రవి, కుక్కల నారాయణ, జనగాం అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం సంపాదించాలి...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

- శాశ్వతంగా నిలిచిపోయేలా బాలుర వసతి గృహం నిర్మించాలి.
- ఖమ్మం నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, బ్యూరో సెప్టెంబర్ 08 (న్యూస్9): లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం సంపాదించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు సోమవారం ఖమ్మం నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి శంకుస్థాపన చేశారు. రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలో 3 కోట్ల రూపాయల చేపట్టిన వెనకబడిన తరగతుల బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు, 30 లక్షలతో నిర్మించనున్న పశు వైద్యశాల భవనం, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు, ఖమ్మం నగర పాలక సంస్థ 9వ డివిజన్ పరిధిలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధులు 66 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వి. వెంకటాయపాలెం పిఏసీఎస్ వద్ద ఏర్పాటుచేసిన సిఎస్ సి కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నీటిపారుదల శాఖతో రివ్యూ నిర్వహించి నష్టపోయిన గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల పంపిణీకి అవకాశం పరిశీలించాలని అన్నారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో ఖమ్మం లో పదిహేను ఎత్తిపోతల పథకాలు చేపట్టామని అన్నారు. రైతులు వరి కాకుండా ఆయిల్ పామ్, వక్క, జాజి, జాజి పత్రి వంటి లాభదాయక పంటలు సాగు చేసి శాశ్వతంగా పేదరికం నుంచి బయటపడాలని మంత్రి సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, విద్యతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఉన్న ప్రాంతాలు ఆరుతడి పంటలు వేసుకోవాలని అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు. ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా పూర్తి చేయాలని, ఎక్కడా నాణ్యత లోపం రావడానికి వీలు లేదని అన్నారు. 3 కోట్ల నిధులను సమర్ధవంతంగా వినియోగిస్తూ కార్పోరేట్ సంస్థలకు



ధీటుగా వసతి గృహాన్ని నిర్మించి పిల్లలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. కార్యక్రమంలో లిఅదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ఇబ్బందులు సానుకూల దృక్పథంతో పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా విద్యా సంస్థలు ఉన్న జిల్లాలో మన ఖమ్మం 2వ స్థానంలో ఉందని అన్నారు. బీసీ హాస్టల్ నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలని, ప్రాథమిక దశ నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 170 మంది విద్యార్థులు చదువుతున్నారని, రాబోయే విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య 300కు చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. పురందర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రఘునాథపాలెం ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ డీలర్స్-రీటైలర్ పాపన్న పేట- టేక్మాల్ మండలాల నూతన కార్యవర్గం ఎన్నిక. అధ్యక్షులుగా కమ్మరి సుగుణాకర్

న్యూస్9, సెప్టెంబర్ 8, ఆందోల్ ప్రతినిధిఅశోక్: సిమెంట్ డీలర్స్-రీటేలర్స్ పాపన్నపేట-టేక్మాల్ మండలాల నూతన కార్యవర్గంను పాపన్న పేట మంజీర గార్డెన్ లో సమావేశమై కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నూకున్నారు. అధ్యక్షులుగా కమ్మరి సుగుణాకర్ (నార్సింగి) ప్రధాన కార్యదర్శిగా బాబా (పాపన్నపేట) ఉపాధ్యక్షులుగా మున్నూరి సంతోష్ కుమార్ (పాపన్నపేట) రవి సంయుక్త కార్యదర్శిగా కృష్ణ ,సలహా దారునిగా యాదగిరి కోశాధికారిగా ఉపేందర్, కార్యవర్గ సభ్యులుగా బట్టు విక్రమ్ రాజు,సురేష్, శ్రవణ్, శేఖర్, ప్రవీణ్, సుబ్బారావు,బాజా శ్రీకాంత్ (టేక్మాల్) డాక్కప్ప గారి సురేష్ గుప్తా(టేక్మాల్), ప్రవీణ్, అజీజ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# రైల్వే పెన్షనర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

రఘునాథపల్లి, సెప్టెంబర్ 08: రైల్వే పెన్షనర్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికొన్నారు. అసోసియేషన్ యొక్క సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశానికి అసోసియేషన్ సభ్యులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. 2025-26 సంవత్సరానికి ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగగా నూతన అధ్యక్షుడిగా జి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా టీ నరహరి, కోశాధికారిగా ఎం చెంద్ర రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన అనంతరం, సభ్యులంతా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ...రైల్వే పెన్షనర్ల సంక్షేమం కోసం కమిటీ నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని పనిచేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మహమ్మద్ అఫ్జల్, జి మల్లయ్య, టీ యాదగిరి, ఎం యాదగిరి, ఎం కిష్టయ్య, జి వెంకటనారాయణ, టి రాములు, పి చంద్రయ్య, పి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి..

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- వచ్చే జూన్ మాసంలోగా మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలి
- గత వరదల్లో జరిగిన నష్టం మళ్ళీ జరగొద్దు
- మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిలా రోప్ వే పనుల పురోగతి పై అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, బ్యూరో సెప్టెంబర్- న్యూస్) (9): అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక మంత్రివర్యుల క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలసి మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిలా రోప్ వే పనుల పురోగతిపై అధికారులతో మంత్రివర్యులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మున్నేరు వరదల నుండి నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా మున్నేరుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామన్నారు. 690 కోట్ల తో మున్నేరుకు ఇరువైపులా 17 కి.మీ. మేర రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గాను ఇప్పటివరకు 6.4 కి.మీ. మేర పనులు పూర్తయినట్లు తెలిపారు. మిగులు భూ సేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇరువైపులా పనులు సమాంతరంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. గత వరదల్లో జరిగిన నష్టం మళ్ళీ జరగొద్దని, వచ్చే జూన్ లోపే నిర్మాణం పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలని మంత్రి అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిర్ణీత సమయంలోగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. 180 కోట్లతో చేపడుతున్న పనులు ఇప్పటివరకు 53 శాతం పూర్తయినట్లు తెలిపారు. అగ్రిమెంట్ ప్రకారం మార్చి లోపల పూర్తి అవ్వాల్సి ఉండగా, వర్షాల కారణంగా వచ్చే మే నెలాఖరుకు పూర్తి అవనున్నట్లు మంత్రి అన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం ఖమ్మం ఖిలా పై నిర్మిస్తున్న రోప్ వే కు భూ సేకరణ పూర్తయినట్లు మంత్రి తెలిపారు. 29 కోట్లతో చేపడుతున్న రోప్ వే సివిల్ పనులు నెలాఖరుకు ప్రారంభించి, వచ్చే జూలై నాటికి అగ్రిమెంట్ ప్రకారం మొత్తం పూర్తి చేయాలన్నారు. ఖిలా పై చేపట్టాల్సిన పనుల గురించి ప్రణాళిక చేయాలన్నారు. ఖిలా కు రోడ్ కనెక్టివిటీ విస్తరణ కు చర్యలు చేపట్టాలన్నారు. నగరం చుట్టూ జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారిపై ధాంసలాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, మున్నేరు పై బ్రిడ్జి పనులు జరుగుతున్నాయన్నారు. కలకత్తా, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ లో సగ భాగం ప్రాంతాలకు ఖమ్మం గుండానే రాకపోకలు ఉంటాయన్నారు. నగరం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. నగరంలోకి రాకుండానే ఆయా గమ్యస్థానాలకు వెళతారని, నగరంలో ట్రాఫిక్ సమస్య ఉండదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కళాశాల, స్వామి నారాయణ్ స్కూల్ లు త్వరలో అందుబాటులోకి వస్తాయని మంత్రి అన్నారు. ఈ సమీక్ష లో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తరాన్ని నిర్మించడంలో గురువే మొదటి పాత్రధారి

- గురువు అంటే వెలిగే దీపం
- తాను కరుగుతూ ప్రపంచానికి వెలుగునిస్తాడు
- ఎంపీడీవో గుండె బాబు



కమలాపూర్ సెప్టెంబర్ 08 (న్యూస్ 9): గురువు దీపం లాంటి వాడని తాను కరుగుతూ ప్రపంచానికే వెలుగునిస్తాడని కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు అన్నారు. సోమవారం మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గురువు విద్యను బోధిస్తూ జ్ఞానాన్ని అందిస్తూ విద్యార్థుల హృదయ సంస్కారాన్ని పెంచే ప్రయత్నం నిరంతరం చేస్తూనే ఉంటాడని అన్నారు. విద్యార్థుల ఆలోచనలకు నడకలు నేర్పుతో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకునేలా సాధన చేయిస్తాడని పేర్కొన్నారు. సాంకేతికాభివృద్ధి పెరిగి ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు ఎంత గానో చేరువైందని నేటి ఈ గురువులు ఈ కాంకేతికతను అందిపుచ్చుకొని మరి పాఠాలు చెప్పేందుకు సద్ధమయ్యారని కొనియాడారు. అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్ చేతుల మీదుగా అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన కన్నూరు జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు బి. లక్ష్మారెడ్డి,, దేశరాజుపల్లి ఎంపీయుపిఎస్ స్కూల్ అసిస్టెంట్ ఎం. స్వర్ణ (బయోలజి), గూడూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ ఎల్. సంధ్యారాణి (ఇంగ్లీష్), భీంపల్లీ జడ్పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ బి.సుమ,కానిపర్తి ఎంపియుపిఎస్ స్కూల్ అసిస్టెంట్ ఏ. ప్రభాకర్ (గణితం), కమలాపూర్ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు కె. అన్నమ్మ, ఉప్పల్ ఎంపీపీఎస్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు జి. స్వరూప రాణి, వంగపల్లి ఎంపీపీఎస్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు సి. హెచ్. విజయ కుమారి, మర్రిపల్లి గూడెం ఎంపీపీ ఎస్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఎ. భవాని, కమలాపూర్ టాకీస్ ఏరియా ఎంపీపీఎస్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు కె .జ్యోతి, గుండెడ్ ఎంపీయుపిఎస్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు బి. సదానందం, కమలాపూర్ కేజీబీవీ సి.ఆర్.టి. ఎస్ ధనలక్ష్మి, శనిగరం జడ్పీహెచ్ఎస్ సి.ఆర్.పి. పి.కరుణ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు, మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అల్లు కనక రత్నానికి గన నివాలులు

- ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు కల్వకుంట్ల,గంగుల,గుంటకండ్ల తదితర ప్రముఖులతో కలిసి అల్లు కనకరత్నంకు నివాళులు.



ఖమ్మం 08సెప్టెంబర్ (న్యూస్ 9): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు గంగుల కమలాకర్,గుంటకండ్ల జగదీష్ రెడ్డిలు స్వర్గీయ అల్లు కనకరత్నం చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు.సుప్రసిద్ధ హాస్య నటుడు దివంగత అల్లు రామలింగయ్య సతీమణి, మెగాస్టార్ చిరంజీవి అత్త,ప్రముఖ నిర్మాత అరవింద్ మాతృమూర్తి కనకరత్నం ఆగస్ట్ 30వతేదీన మృతి చెందగా,దిశదిన కర్మకాండ జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్ హాలులో సోమవారం జరిగింది.ఈ కార్యానికి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కమలాకర్, జగదీష్ రెడ్డిలు హాజరై ఆమె చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.దివంగత కనకరత్నం కుమారుడు రవింద్,మనవళ్లు అర్జున్, శిరీష్ తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మహాలక్ష్మి ద్వారా మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వాలి.

- ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఎం రమాదేవి




ఐనవోలు ,సెప్టెంబర్ 08 , న్యూస్ – 09: ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు నెలకు రూ.2500 తులం బంగారం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న మహాలక్ష్మి ద్వారా మహిళలకు నెలకు 2500 ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఎం రమాదేవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐనవోలు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం కొంకాల కవిత అధ్యక్షతన మండల కేంద్రంలో ముఖ్యఅతిథిగా ఐదువ జిల్లా సహాయ కార్యదర్శి ఎం రమాదేవి హాజరై మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళలను రాజ్యాంగంలో స్త్రీ పురుషులకు సమాన హక్కులు కల్పించినప్పటికీ స్త్రీ పురుషుల మధ్య అసమానత్వం కొనసాగుతుంది విద్యా వైద్యం ఉపాధి కల్పనలో ఇంకా స్త్రీలు వెనుకబడి ఉన్నారు పోరాడి సాధించుకున్న హక్కులను అమలు జరపడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యంగా చెందిందని. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బేటి బచావో అంటాడు కానీ మహిళపై జరుగుతున్న దాడులు హింస అత్యాచారం కుల దురంకార హత్యల గురించి నోరు మెదపరు అత్రాస్ ఉన్నావు మణిపూర్ ఘటనల్లో బిజెపి మంత్రులు నిందితుల పక్షాన ఉండి వారిపై కేసులు పెట్టొద్దు అంటూ ప్రదర్శన చేశారు బిల్ కీస్ భానుపై అత్యాచారం ఆమె కుటుంబంలో హత్య కేసులో నేరం నిర్ధారణ జరిగి శిక్ష అనుభవిస్తున్న 11మంది ఖైదీలను విడుదల చేయించి శాలువలతో సత్కరించారు. మహిళ మల్లయోధుల పైన లైంగిక వేధింపులు జరిగినప్పుడు వారి కేసు నమోదు చేయడానికి ఆరు నెలల పట్టిందని వారన్నారు. ఆర్జీ కార్ ఘటన మణిపూర్లో ఇద్దరి గిరిజన మహిళల సంఘటన రాజకీయ ప్రయోజనం కోసం ఉపయోగించుకున్నారు, కానీ బాధితులకు న్యాయం కోసం నోరు విప్పలేదు ,భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, స్త్రీ పురుషుల కుల మతాలకతీతంగా సభండ వర్గాలు సాగించిన వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం ఉన్న తెలంగాణ గడ్డపై నేడు కుల దూరంగా హత్యలు జరగడం దారుణం అన్నారు. రానున్న రోజులల మహిళపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా. తమ హక్కుల కోసం పోరాటాలు కొనసాగిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గబ్బెట మల్లికాంబ ,నల్లబెట్ట కళ్యాణి ,మాదాసి పోచమ్మ ,మడిగే మానస, కొయ్యాడ కల్పన , మాదాసి సరోజన ,జట్టబోయిన సంధ్య ,సుశీల ,కాగిత కోమల తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన

- ఎంపీడీవో అడ్డూరిబాబు



న్యూస్ 9 కాటారం సెప్టెంబర్ 8: కాటారం మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో అడ్డూరి బాబు తెలిపారు. ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికల కొరకు రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాలు మరియు పోలింగ్ కేంద్రంల పై కాటారం మండల ప్రజా పరిషత్ నందు సోమవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు ఈ సమావేశంలో వేముల ప్రభాకర్ రెడ్డి చీర్ల తిరుపతి రెడ్డి ,బొడ్డు మల్లయ్య కాంగ్రెస్, పి రంజిత్ కుమార్ గోగల రాజేష్ బిజెపి పార్టీల ప్రతినిధులు మరియు ఎంపీవో, కార్యాలయ సిబ్బంది హాజరైనారు. మొత్తం 30,785 ఓటర్లు , 11 ఎంపీటీసీ స్థానాలు ఏర్పాటు చేయనైనవి ఈ సమావేశంలో ఎలాంటి అభ్యంతరాలు పార్టీ ప్రతినిధులు తెలుపలేదాని ఎంపిడిఓ అడ్డురి బాబు తెల్పారు. ఈ కార్యక్రమంలో ఎంపివో పి. విరస్వామి ఉన్నారు

# జెసిబి ఆపరేటర్స్ వేతనాలు పెంచాలి. - టీ.విష్ణు,వై విక్రమ్

ఖమ్మం బ్యూరో 08(న్యూస్ 9): ఈరోజు ఖమ్మం మంచికంటి భవనంలో జెసిబి ఆపరేటర్స్ యూనియన్ A -276 జిల్లా మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జెసిబి నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న డ్రైవర్లకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆరోగ్యరిత్యా గాని వేతనాల దృశ్య గాని ఎలాంటి చట్టాలను చేయడం లేదని ఆరోపించడం జరిగింది. జేసిబి నడుపుతూ జీవనం సాగిస్తున్న డ్రైవర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన జీవో ప్రకారం 26 వేల రూపాయలు ఇవ్వాలని అలాగే 50 సంవత్సరాలు పైబడిన డ్రైవర్లకు పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది అనేక పోరాటాలు చేసిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కు అనుకూలమైన చట్టాలు చేస్తూ డ్రైవర్లకు పెనాల్టీలు పెంచుతూ జైలు శిక్షలు పెంచుతూ కొత్త కొత్త చట్టాలు చేయడం జరుగుతుంది కానీ డ్రైవర్ల కోసం చేసిన చట్టాలు ఏమాత్రం లేవని వారికి సంక్షేమం కోసం చట్టాలు చేయాలని ఈ మహాసభల సందర్భంగా డిమాండ్ చేశారు అనంతరం జెసిబి ఆపరేటర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఏనుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా వై విక్రమ్ గౌరవ



సలహాదారులు జిల్లా ఉపేందర్, ధరావత్ రాందాస్జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా కిట్టు, మహేష్, కోశాధికారిగా శంకర్, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ ,కార్యదర్శిజిగా కోటి, శివ మరియు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# కదం తొక్కిన వ్యవసాయ కార్మికులు

- బి.కె.ఎం.యు ఆధ్వర్యంలో ప్రదర్శన, కలెక్టరేట్ వద్ద ధర్నా
  హామీలు అమలు చేయక పోతే పోరాట కార్యాచరణ
  ఫించన్ల పెంపు, మహాలక్ష్మిపథకం అమలు
  సత్వరమే చేపట్టాలి.
- సి.పి.ఐ నేత బాగం హేమంతరావు




ఖమ్మంబ్యూరో 8 సెప్టెంబర్ (న్యూస్ 9): ఖమ్మంలో వ్యవసాయ కార్మికులు కదం తొక్కారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకంలో తెచ్చిన సవరణలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణవ్యవసాయ కార్మిక సంఘం ( సి.పి.ఐ అనుబంధం) సోమవారం ఖమ్మంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎన్.ఆర్. గార్డెన్ సమీపం నుంచి కలెక్టరేట్ వరకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వ్యవసాయ కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అగ్రభాగన సి.పి.ఐజాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయకార్యదర్శిజమ్ము ల జితేందర్రెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాటి వెంకటేశ్వరరావు, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు నడవగా కలెక్టరేట్ సమీపంలోని వైరా రోడ్ నినాదాలతో హోరెత్తింది. అసరా ఫించన్లను పెంపుదల చేయాలని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ బరోసాను అమలుచేయాలని, అర్హులందరికీ ఇందిరమ్మఇళ్ళు ఇవ్వాలని, మహాలక్ష్మి పథకాన్ని సత్వరమే అమలు చేయాలని వ్యవసాయ కార్మికులు నినదించారు. కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్సాడిన ప్లేకార్డులను ప్రదర్శించారు. పెద్ద సంఖ్యలో వ్యవసాయ కార్మికులు తరలిరావడంతో కలెక్టరేట్వద్ద ఆందోళనా పూరిత వాతావరణం నెలకొన్నది. హామీలు అమలు చేయక పోతే పోరాట కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయక పోతే ఆందోళన తప్పదని, ప్రజల పక్షాన పోరాట కారాచరణను రూపొందించుకోవడం జరుగుతుందని సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు భాగం హేమంతరావు హెచ్చరించారు. అధికారంలోకి వచ్చి 20 మసాలు గడిచినా కొన్ని హామీల విషయంలలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందన్నారు. సంపదను సృష్టించి హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్నేతలు అధికారంలోకి వచ్చిన తరువాత ఆదశగా అడుగులు వేయలేదని హేమంతరావు ఆరోపించారు. ఫించన్లను పెంచుతామని స్పష్టమైన హామీఇచ్చారని 20 మసాల కాలంలో ఫించన్ల మొత్తాన్ని పెంచడం కాని, కొత్త ఫించన్లు ఇవ్వడం జరగలేదన్నారు. గత ప్రభుత్వం చెప్పినట్లుగా 57 సంవత్సరాలకే ఫించన్లు అమలు చేయడంతోపాటు వయో వృద్ధులైన వ్యవసాయ కార్మిక దంపతులకు ఫించన్లను వర్తింపచేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంలో రూ.2500లు మహిళల ఖాతాలో జమచేస్తామని తెలిపారని, ఇంతవరకు ఈ పథకాన్ని ప్రారంభించలేదన్నారు. రైతు బరోసా మాదిరి వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆసరా పేరుతో ఏడాదికి రూ.12 వేలు జమచేస్తామని ప్రకటించారని కాని ఇంతవరకు ఏ వ్యవసాయ కార్మికుని బ్యాంకు ఖాతాలోను సొమ్ము జమచేయలేదని హేమంతరావు తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యు త్, ఉచిత బస్ తోనే హామీలు నెరవేర్చినట్లు కాదని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు అన్యాయం చేసే దిశగా పయనిస్తున్నదని జాతీయ గ్రామీణ ఉపాధి.హామీ పథకం సవరణలు తీసుకొచ్చి ఉపాధిహామీ పథకానికి కార్మికులను దూరంచేసే ప్రయత్నం చేస్తున్నదని ఆయన తెలిపారు. తక్షణం సవరణ ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని, రెండు సార్లు ఫోటో పద్దతి రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆందోళనుద్దేశించి సి.పి.ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రసంగించగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాటి వెంకటేశ్వరరావు, సిద్దినేని కర్ణకుమార్, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, సి.పి.ఐ రాష్ట్ర సమితిసభ్యులు యర్రాబాబు, ఏపూరి లతాదేవి, ఎస్.కె. జానిమియా, కొండవర్తి గోవిందరావు, బి.జి.క్లెమెంట్, జిల్లా కార్యవర్గసభ్యులు శింగునర్సింహారావు, పోటు కళాపతి, సి. హెచ్. సీతామహాలక్ష్మి, పగడాల మల్లేష్, వేపూరి రవీంద్రబాబు, దండు ఆదినారాయణ, మేకలశ్రీనివాసరావు, మిడికంటి వెంకటరెడ్డి, ఏనుగుగాంధీ, యానాలి సాంబశివరెడ్డి, కూచిపూడి రవీందర్, ఇటికాల రామకృష్ణ, శాఖమూరి శ్రీనిటవవాసరావు, కాశనబోయిన అయోధ్య, సింగారపు సత్యనారాయణ, గోగుల ఆది, బోడాచీనా, మేళ్ళచెరువు వీరబాబు, పగిళ్ళవీరభద్రం తదితరులు పాల్గొన్నారు. డిమాండ్సాడిన వినతి పత్రాన్ని అధికారులకు అందచేశారు.

# ప్రజల అర్జీలను పరిష్కరించాలి.. - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్

ఖమ్మం, బ్యూరో సెప్టెంబర్ 08: (న్యూస్ 9): ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. తూటికుంట్ల గ్రామ రైతులు అమరావతికి వెళ్ళు రోడ్డు నిర్మాణంలో 61, 64 సర్వే నెంబర్ వద్ద కొత్త బంధం చెక్ డ్యాం వరద నీళ్లు వెళ్ళుటకు ఒక్క కానా మాత్రమే నిర్మిస్తున్నారని, అది సరిపోక మొన్న కురిసిన భారీ వర్షాలకు పంట పొలాల మీద వెళ్లడం జరిగిందని, మరొక కానతో బ్రిడ్జి నిర్మాణం చేయాలని దరఖాస్తు చేసుకోగా పిడి ఎన్.హెచ్.ఏ.ఐ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం బుర్హాన్ పురంకు చెందిన యనమందల కృష్ణ బాబు, తన కుమారుడు యనమందల వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్రం కోసం మరణించారని, అమరుల కుటుంబాలకు ప్రకటించిన ప్రభుత్వ ఉద్యోగం తమ కోడలికి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జొన్నలగడ్డ హారిక, తనకు ఎస్సి గురుకుల పాఠశాలలో 8వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్సి గురుకులాల జోనల్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన ఎం. సుశీల, తనకు సొంత ఇల్లు లేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గన్ను జయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 8,(న్యూస్-9): మండల కేంద్రం మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు తల్లి జయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమవారం గన్ను నర్సింహులు ఇంటికి వెళ్లి జయమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఘనపూర్ మాజీ జడ్పిటీసీ మరపాక రవి, మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్, నాయకులు ఆకుల కుమార్, పసునూరి మహేందర్ రెడ్డి, గుండె మల్లేష్, గన్ను శ్రీనివాస్.శ్రీనవాస్,అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల వలయం లో హఫీజ్ పేట్ డివిజన్బీ జేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 8 (న్యూస్9): శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని వివిధ సమస్యలపై చందానగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కి బీజేపీ నాయకులు మరియు కాలనీ వాసులతో కలసి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హఫీజ్ పేట్ డివిజన్ మొత్తం సమస్యల మయంగా మారాయి అన్ని అన్నారు. ఎన్ని సార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు వచ్చి చూసి పోవడం తప్ప ఎక్కడ వేసిన గొంగడిల సమస్యలు అలాగే ఉన్నాయి అని అన్నారు.ముఖ్యంగా శానిటేషన్ సమస్యలు చాలా దారుణంగా ఉంది . అలాగే హఫీజ్ పేట్ లోని స్మశానవాటిక స్థాపన జరిగి ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తయిన కనీసం ఇప్పటి వరకు కూడా కొంత పనులు కూడా పూర్తి చేయలేకపోవడం సిగ్గు చేటు, అలాగే ముఖ్యంగా డివిజన్ పరిధిలో వర్షాలు కురిసే ఇప్పటికి కొన్ని ప్రాంతాలు నీటిమయం అవుతున్నారు. ఆ ప్రాంతాల్లో అధికారులు,నాయకులు సమస్యలు ఉన్నప్పుడు చూసి పోవడంమే తప్ప ఇప్పటి వరకు ఎటువంటి సమస్యలను పరిష్కరించలేకపోవడం ఇటు అధికారులకు అటు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు.అలాగే మదీనాగూడ గ్రామంలో తెలంగాణలోని అతి పెద్ద పండుగ బతుకమ్మ ఈ పండుగలో ప్రతి సంవత్సరం మహిళలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య బతుకమ్మ నిమజ్జనం, మదీనాగూడ పరిధిలో అనేక చెరువులు ఉన్న ఎక్కడ కూడా నిమజ్జనం కొలను లేదు. అధికారులు ఈ సమస్యపై స్పందించి బతుకమ్మ వేయటానికి ఈల్ల చెరువులో కొలను నిర్మించాలని అన్నారు.ఈ యొక్క పై సమస్యలను అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమం తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్ ,సురేష్ కురుమ, శివ ముదిరాజ్, దేవేందర్ దాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నాలో ఓపిక ఉన్నంతవరకు కాదు.. ఊపిరి ఉన్నంతవరకు..!

- నిస్వార్థ ప్రజా సేవకులైన కొండా దంపతులతోనే నిత్యం నా ప్రయాణం..
- వేముల మహేందర్ గౌడ్...



రేగొండ,సెప్టెంబర్8,(న్యూస్ -9): మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన వేముల మహేందర్ గౌడ్ మార్చి 9, 1982న మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో జన్మించాడు. ఆయన విద్యాభ్యాసం 1నుంచి ఐదవ తరగతి వరకు రాజరాజేశ్వర గురుకుల పాఠశాల మొగుళ్ళపల్లిలో, 6 నుంచి 10వ తరగతి వరకు జడ్.పి.హెచ్.ఎస్ మొగుళ్ళపల్లి పాఠశాలలో, ఇంటర్మీడియట్ అండ్ డిగ్రీ ఎస్వీ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల పరకాలలో విద్యనభ్యసించాడు. నాడు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు చేసేందుకు 10వ తరగతి దశలోనే జాతీయ భావాలు కలిగిన విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో మండల కన్వీనర్ గా బాధ్యతలను చేపట్టిన వెంటనే నాటి పీపుల్స్ వార్ పార్టీ మహేందర్ గౌడ్ ను టార్గెట్ చేసింది. అయినప్పటికీ భయపడకుండా నమ్మిన సిద్ధాంతాల కోసం విద్యార్థి పరిషత్ లో అంచెలంచెలుగా ఎదుగుతూ..విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ..ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గా బాధ్యతలను చేపట్టారు. అప్పటి పీపుల్స్ వార్ జిల్లా కమిటీ మహేందర్ గౌడ్ ను పూర్తిగా టార్గెట్ చేసి..హత్య చేస్తామని పత్రికా ప్రకటనలు ఇచ్చి బెదిరించినప్పటికీ, భయపడకుండా ఏబీవీపీలో చురుకుగా పాల్గొంటున్న ఆయనను ఎలాగైనా హతమార్చాలని నాటి పీపుల్స్ వార్ భారీ కుట్రలు చేసింది. కాగా మహేందర్ గౌడ్ ను పీపుల్స్ వార్ ప్రభావిత ప్రాంతాలకు వెళ్ళవద్దని పోలీసులు సూచనలిచ్చినప్పటికీ..విద్యారంగ సమస్యలపై పోరాటమే లక్ష్యంగా..ఎరుపంటే ఎవడికి రా భయం..అది నా తల్లి నుదుటి సింధూరం అంటూ మహేందర్ గౌడ్ గ్రామీణ ప్రాంతాల స్థాయిలోకి వెళ్లి విద్యార్థులను ఏకతాటి పైకి తీసుకువచ్చి.. విద్యారంగ సమస్యలపై ప్రభుత్వంపై ఉద్యమాలను నిర్వహించేవాడు. ఈ క్రమంలో నాటి పీపుల్స్ వార్ జిల్లా కమిటీ ఆయనను హతమార్చేందుకు భారీ కుట్రలు చేసింది. ఆయన ఇంటి వద్ద మొగుళ్ళపల్లిలో ఉన్న సమయంలో నాటి పీపుల్స్ వార్ జిల్లా కమిటీ మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉండి..మిల్ టెంట్ లను ఆయన ఇంటికి పంపించగా.. వారు మహేందర్ గౌడ్ ను దళం వద్దకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా..మహేందర్ గౌడ్ కొద్ది దూరం వెళ్లిన తర్వాత..వారి వద్ద నున్న షాట్ వెపన్ ను గ్రహించి..తప్పించుకొని హన్మకొండలోని ఏబీవీపీ కార్యాలయానికి చేరుకున్నాడు. కాగా విషయం తెలుసుకున్న పోలీసులు మండలంలోని మిల్ టెంట్ లను పోలీస్ స్టేషన్ కు పిలిపించి విచారించగా..వారు నాటి పీపుల్స్ వార్ జిల్లా కమిటీ కార్యదర్శి ఆర్కే దళం వచ్చిందని చెప్పడంతో పోలీసులు మహేందర్ గౌడ్ ను పట్టణంలోనే ఉండాలని నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ క్రమంలో నాటి పరకాల ఏ ఎస్ పి స్టీఫెన్ రవీంద్ర, ఓ ఎస్ డి నాగిరెడ్డి లు పిలిపించుకుని మహేందర్ గౌడ్ కు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన మహేందర్ గౌడ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితిలో ఉద్యమంలో నాటి ఉద్యమ నేత..తెలంగాణ మాజీ స్పీకర్, ప్రస్తుత శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, తెలంగాణ రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు (నవత వెంకన్న)ల సూచనల మేరకు 2002లో టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకొని, టీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా బాధ్యతలను చేపట్టాడు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరినిచ్చేది విద్యార్థి లోకమే అన్నట్లు కేసీఆర్ గుర్తించేలా..ఉద్యమాలను చేపట్టడంతో..నాడు విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలోకి రావడం జరిగింది. అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో తన మిత్రుడు విద్యాసంస్థలను నెలకొల్పగా..వాటికి పర్మిషన్ రాకుండా అడ్డు తగులుతూ..అధికారులను తప్పుదోవ పట్టిస్తూ..కొందరు వ్యక్తులు పైశాచిక ఆనందం పొందుతున్న తరుణంలో 2006లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మంత్రులుగా ఉన్న పొన్నాల లక్ష్మయ్య, రెడ్యానాయక్ ల వద్దకు వెళ్లి నూతనంగా నెలకొల్పిన విద్యాసంస్థలకు పర్మిషన్ ఇప్పించాల్సిందిగా విజ్ఞప్తి చేయడంతో..అప్పటి డీఈవో రమణ కుమార్ మంత్రుల మాట కూడా లెక్కచేయకుండా పెడచెవిన పెట్టడంతో..నాడు కొండా మురళీని ఆశ్రయించగా..ఆ పాఠశాలకు పర్మిషన్ వచ్చిందని ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ గుర్తు చేశారు. అప్పటినుండి బీసీ సంక్షేమ సంఘంను ఉద్యమ బాటగా ఎంచుకుని..బీసీ రిజర్వేషన్లపై, జనాభా దామాషా ప్రకారం బీసీల హక్కులపై ఉద్యమిస్తుంటే..కొండా మురళీ ప్రోత్సహించేవాడని మహేందర్ గౌడ్ తెలిపారు. తనకు ఏ ఆపదొచ్చినా కొండా మురళీ ఇంటి గడపను తట్టితే చాలు..తన ఆపదను ఆమడ దూరంలో ఉంచుతానని మాట ఇచ్చి తన ఉద్యమాలను ప్రోత్సహించడంతో నాటి నుంచి తను కొండా మురళీ వీరాభిమానిగా మారానని తెలిపాడు. ఈ క్రమంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజలకు కొండా సురేఖ చేసిన సేవలు ప్రజల గుండెల్లో ఆమెకు చెరగని ముద్ర వేశాయన్నారు. కాగా కొండా దంపతుల వీరాభిమానిగా మారిన వేముల మహేందర్ గౌడ్ భూపాలపల్లి నియోజకవర్గంలో కొండా దంపతులు మరియు కొండా దంపతుల ముద్దుల కుమార్తె సుస్మిత పటేల్ ( చిట్టెక్క)ల పుట్టినరోజు వేడుకలలో భాగంగా భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రజలకు అనేకమైన సేవా కార్యక్రమాలను, అదేవిధంగా కరోనా కష్టకాలం సమయంలో కొండా దంపతుల ఆదేశాల మేరకు భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో వేముల మహేందర్ గౌడ్ నేతృత్వంలో మాస్కులు, శానిటైజర్లు, నిత్యావసర వస్తువులు, అదేవిధంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే 2016 నుంచి కొండా యువసేనను భూపాలపల్లిలో బలోపేతం చేస్తూ..కొండా దంపతుల నాయకత్వాన్ని బలపరుస్తూ..కొండా అంటేనే పేదలకు నిలువెత్తు అండా అనే విధంగా ప్రజలకు చేరువ కాగా..భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు 2018లో కొండా మురళీ లేదా తన కుమార్తె సుస్మిత పటేల్ (చిట్టెక్క) భూపాలపల్లి ఎమ్మెల్యేగా బరిలో దిగాలని ప్రజలు ఒత్తిడి తెచ్చినప్పటికీ..కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఆ టికెట్ గండ్ర వెంకట రమణారెడ్డికి వెళ్లడంతో..పార్టీకి వీర విధేయుడిగా పనిచేసే కొండా మురళీ..మాట ఇస్తే..ఇచ్చిన మాట తప్పని కొండా మురళీ 2018 ఎన్నికల్లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఆయనపై ఎన్ని కుట్రలు పన్నిన..భూపాలపల్లిలో గండ్ర వెంకట రమణారెడ్డిని గెలిపించాల్సిందిగా కొండా దంపతుల అభిమానులను, కొండా యువసేన నాయకులను, చిట్టెక్క యువసేన నాయకులను ఆదేశించడంతో గండ్ర వెంకటరమణారెడ్డి గెలిచాడని, కానీ గెలిచిన తర్వాత అధికార టీఆర్ఎస్ పార్టీలో గండ్ర వెంకట రమణారెడ్డి చేరి..కొండా దంపతుల అభిమానులను, కొండా యువసేన నాయకులను, చిట్టెక్క యువసేన నాయకులను, కొండా దంపతుల వీరాభిమానిగా ఉంటున్న బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ను ఎన్నో ఇబ్బందులకు గురిచేసినప్పటికీ అవేమీ పట్టించుకోకుండా..కొండా దంపతులతోనే తన ప్రయాణం సాగుతుందని మహేందర్ గౌడ్ తెలిపారు. నిస్వార్థ సేవకు నిలువెత్తు ప్రతి రూపాలుగా ఉండే కొండా దంపతులు పార్టీలకతీతంగా ఎవరికైనా సమస్యలు వచ్చాయని తన ఇంటి గడపను దాటి ఆ సమస్యను చెపితే..అదే సమయంలో స్పందించి..ఆ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపించే కొండా దంపతులు..ప్రజల గుండెల్లో కొలువైన దేవతలుగా..నిత్యం ప్రజలు కొలిచే ఆరాధ్య దైవాలుగా..ఆ పార్వతీ పరమేశ్వరులకు ప్రతిరూపకాలుగా ఆరాధిస్తున్నారని, ఈ క్రమంలో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కొండా మురళీ లేదా తన కూతురు సుస్మిత పటేల్ చిట్టెక్కను భూపాలపల్లి నియోజకవర్గం నుంచి బరిలో దించితే భారీ మెజార్టీతో గెలిపిస్తామని, ప్రతిపక్ష లీడర్లు, ప్రభుత్వంలో ఉన్న లీడర్లు కొండా మురళీని కలిసి వారి వారి మనోగతాన్ని వెల్లడించడంతో..అయినప్పటికీ ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నప్పటికీ..పార్టీ నిర్ణయానికి కట్టుబడిన నాయకుడిగా పనిచేస్తూ..2023లో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణ రావుకు టికెట్ కేటాయించడంతో..తన అనుచర వర్గానికి ఆదేశాలు జారీచేసిన కొండా మురళీ..గండ్ర సత్యనారాయణ రావు గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించాడు. అయినప్పటికీ కొండా దంపతుల అభిమానులకు భూపాలపల్లి నియోజకవర్గంలో వేధింపులు తప్పడం లేదు. భూపాలపల్లి నియోజకవర్గంలో కొండా దంపతుల పేరు మీద ఎలాంటి సేవా కార్యక్రమాలు చేసిన, కొండా దంపతులు చేసే ప్రజాసేవ కార్యక్రమాలను సోషల్ మీడియాలో పోస్టులు చేసిన ఇబ్బందులు మాత్రం తప్పడం లేదని మహేందర్ గౌడ్ తెలిపారు. అయిన తనలో ఓపిక ఉన్నంతవరకు కాదు..ఊపిరి ఉన్నంతవరకు కొండా దంపతులతోనే నిత్యం తన ప్రయాణం కొనసాగుతుందని, ఆ ఆదర్శ దంపతుల వెంట ఉంటేనే తన జన్మ ధన్యమవుతుందని మహేందర్ గౌడ్ తెలిపారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

- వెల్ది మోడల్ స్కూల్లో ఘనంగా స్వయంపాలన, ఉపాధ్యాయ దినోత్సవం.



రఘునాథపల్లి, సెప్టెంబర్ 08: మండలంలోని వెల్ది ఆదర్శ పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవన్ని పురస్కరించుకొని విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చాలా ఉత్సాహంగా తరగతి గదులలో వివిధ సబ్జెక్టులలో పాఠాలను బోధించారు. ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా పాఠాలు బోధించిన విద్యార్థులకు మార్కులను వేసి బహుమతులు అందజేశారు. అదేవిధంగా మధ్యాహ్నం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి పాఠశాల ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించి వారి అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఆదర్శ పాఠశాల నుండి ఈ విద్యా సంవత్సరానికిగాను ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన ఆంగ్ల ఉపాధ్యాయుడు గణేష్ కందగట్ల ను శాలువాతో సత్కరించి ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ తో పాటు ఉపాధ్యాయులందరూ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ: ఉపాధ్యాయుడు ప్రపంచ గతిని మార్చగల శక్తి కలవాడు అన్ని వృత్తులని తయారు చేసే ఏకైక వృత్తి ఉపాధ్యాయుడిదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తో పాటు ఉపాధ్యాయులు జయశ్రీ, మల్లం శ్రీధర్, రుద్రమదేవి, వినీల, సౌజన్య ప్రియ, కట్టా రాజు, పార్వతి, దారం శ్రీను, షహనా సుల్తానా, విజయ, మోహన్ రావు, రవి, శశికుమారి, మాలతి, లలిత, సురేఖ, వసంతమాధురి, తొండ రామకృష్ణస్వామి, రేణుక, వాసుదేవ్, రాజయ్య, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రసూల్ బీ మృత దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 8,(న్యూస్-9): చిల్పూర్ మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాజ్ మహ్మద్ తల్లి రసూల్ బీ మరణించగా ఆమె మృత దేహానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమవారం వారి స్వగృహానికి వెళ్లి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

# సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ - కలెక్టర్ శ్రీ హర్ష

పెద్దపల్లి, సెప్టెంబర్-08,(న్యూస్ 9): సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేశారు. 650 ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు.గత ఎన్నికలతో పోలిస్తే వివిధ గ్రామాలలో మున్సిపాల్టీల్లో విలీనం అవ్వడం కారణంగా 3 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయని, ప్రస్తుతం జిల్లాలో 137 ఎంపిటిసి, 13 జడ్పిటిసి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుగతాయని అన్నారు. ఒక మేజర్ గ్రామ పంచాయతీ 2 ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉంటే ఒక కుటుంబంలోని సభ్యులందరూ ఒకే ఎంపీటీసీ స్థానంలో ఓటర్లుగా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న సెప్టెంబర్ 8 సాయంత్రం లోపు అందించాలని, సెప్టెంబర్ 9న అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 10న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితా లో అర్హులైన నూతన ఓటర్ల ను రెవెన్యూ డివిజన్ అధికారులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కలపాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎం జె పి ప్రిన్సిపల్ ను సన్మానించిన విద్యార్థులు



కమలాపూర్ సెప్టెంబర్ 08 (న్యూస్ 9): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గురుపూజోత్సవం సందర్భంగా హైదరాబాదులోని శిల్పకళా వేదికలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, మహాత్మ జ్యోతిబాపూలే విద్యాలయాల సెక్రటరీ సైదులు చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు ను అందుకున్న కమలాపూర్ ఎం జె పి బాయ్స్ స్కూల్ ప్రిన్సిపల్ డా, తాడూరి రవీందర్ ను 5 వ తరగతి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇలాంటి ప్రిన్సిపల్ కమలాపూర్ ఎం జె పి బాయ్స్ స్కూల్ కి ఉండడం విద్యార్థులు చేసుకున్న అదృష్టం అని కొనియాడారు. ప్రిన్సిపల్ గా విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఉపాధ్యాయులతో సమావేశం అయి ఎప్పటికప్పుడు విద్యార్థుల చదువుపై రిపోర్ట్ తీసుకుంటూ ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 5 వ తరగతి విద్యార్థులు పల్లెబోయిన దిలీప్,హిమాన్ష్, పేరెంట్స్ పల్లెబోయిన కుమార్, బండారి నరేష్, 5 వ తరగతి ఉపాధ్యాయులు ముల్కల రాజేందర్ పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india
News9India_
news9telugudaily

# జననేత మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి పుట్టినరోజు వేడుకలు

- పండుగల నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



సంగెం సెప్టెంబర్ 8 (న్యూస్ 9): జనహృదయనేత పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సంగెం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి సారంగపాణి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు డప్పు చప్పుడు, నృత్యాలతో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పటాకులు కాల్చి పేదలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన తాళ్ళ ప్రణయ్

- జెడ్పిహెచ్ఎస్ ఇనుగుర్తి లు పిడి గా విధులు నిర్వహణ.



ఇనుగుర్తి /మహబూబాబాద్ సెప్టెంబర్ 08( న్యూస్-9): రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు తాళ్ళ ప్రణయ్ ఎంపికైనట్లు డివైఎస్ఓ జ్యోతి గారు ఒక ప్రకటనలో తెలపారు. మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల లో ఈ నెల 6 వ తేదిన తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ జిల్లా స్థాయి " చదరంగా పోటీలో తాళ్ళ ప్రణయ్ప్రథమ స్థానం పొందారు. వీరు జడ్. పి. హెచ్. ఎస్ ఇనుగుర్తి ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ నెల 9,10 తేదిల్లో హైదరాబాద్ లోని ఎల్ బి స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటిల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి ఎంఈఓ జే రూపారాణి మరియు తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ప్రజా వాణి దరఖాస్తుల ను సత్వరమే పరిష్కారించాలి. - కలెక్టర్ శ్రీ హర్ష.



పెద్దపల్లి, సెప్టెంబర్ 08, (న్యూస్ 9): ప్రజా వాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారిం చాలని, కలెక్టర్ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఆయన అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనని కి చెందిన గోవర్ధన్ తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోన్నారని, జూలపల్లి మండల కేంద్రానికి చెందిన పోషయ్య వృద్ధాప్యం లో ఉన్న తనకు ఇద్దరు కుమారులు సరిగ్గా చూసుకోవడం లేదని, తన కుమారులకు చెప్పి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోన్నారని తెలిపారు. పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామానికి చెందిన తీగల కొమురయ్య సర్వే నెంబర్ 34/ఏ లో గల 39 గుంటల భూమి కొత్త పాస్ పుస్తకంలో 36 గుంటలు మాత్రమే నమోదు అయిందని మిగిలిన భూమి తన పేరు మీద నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ స్కూల్ హెడ్మిసెస్ ఆశాలత మేడంకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను బహుకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



సెప్టెంబర్ 08 రామగుండం న్యూస్ 9: సెయింట్ జోసెఫ్ స్కూల్ హెడ్మిసెస్ ఆశాలతా మేడంకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగత 38 సంవత్సరాలుగా ఉపాధ్యాయ రంగంలో ఎన్నో వేల మంది విద్యార్థులకు విద్యానందిస్తూన్నారు ఈ సేవలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా విద్యాశాఖ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పెద్దపల్లి కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో ఆశాలత మేడంకు ఉత్తమ ఉపాద్యాయ అవార్డు ఇచ్చి సత్కరించారు. ఈ అవార్డు జిల్లా విద్యాధికారి మాధవి , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ట్రస్మా నాయకులు అభినందించారు.

# పెద్దపెల్లి జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ

- భారీ వర్షాల నేపథ్యంలో పాటించాల్సిన అప్రమత్తత పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, సెప్టెంబర్ -08, (న్యూస్9): రానున్న 2 రోజుల పాటు పెద్దపల్లి జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలంగాణ వాతావరణ శాఖ ప్రకటనలో విడుదల చేసిన నేపథ్యం లో జిల్లా యంత్రాంగం అప్రమత్తం గా ఉ ండాలని కలెక్టర్ శ్రీ హర్ష సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా సెప్టెంబర్ 8 ,9 తేదీలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రం లోని ఇతర జిల్లా లతో పాటు పెద్దపల్లి జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు తెలియజేశారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉ న్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జర్గకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# ఇంటి నంబర్లు మరియు బతుకమ్మ కుంటలను ఏర్పాటు చేయాలి.. - చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి..



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 8 (న్యూస్ 9 ): చందానగర్ డివిజన్లోని భవానీపురం వీకర్ సెక్షన్ కాలనీలో నివసిస్తున్న నిరుపేదలకు ఇంటి నంబర్లను కేటాయించాలి. అలాగే దసరా పండుగను దృష్టిలో ఉంచుకుని బతుకమ్మ కుంటలకు మరమ్మతులు చేపట్టాలని చందానగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి చందానగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శశికళ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ భవానిపురం వీకర్ సెక్షన్ కాలనీలో దశాబ్దాలుగా సుమారు అరవై గజాల స్థలంలో పేద ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారని, వారికి ఇంటి నంబర్లు లేకపోవడంతో అనేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని తెలిపారు. తక్షణమే వారికి ఇంటి నంబర్లు కేటాయించాలని కోరారు..అదే విధంగా దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి కాబట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డివిజన్ పరిధిలోని బతుకమ్మ కుంటలను వెంటనే మరమ్మతులు చేయించాలని ఆమె డిప్యూటీ కమిషనర్ను కోరారు. పలు కాలనీల్లో బతుకమ్మ కుంటలు లేవని వారికి కొత్త గా బతుకమ్మ కుంటలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్లో టీ పీ సీ సి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్




సెప్టెంబర్ 08 రామగుండం న్యూస్ 9: గాంధీ భవన్లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం. నిర్వహించారు టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గాంధీ భవన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్న రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జు, అనుబంధ సంఘాల చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్లు, జై బాపు – జై భీమ్ – జై సంవిధాన్ కో ఆర్డినేటర్లు, జిల్లా కమిటీ పరిశీలకులు, అధికార ప్రతినిధులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ మండలంలో రోడ్ల భావన శాఖ ఆధ్వర్యంలో 20 కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రోడ్లకు శంకుస్థాపన

- పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగిస్తుంది మంత్రి.
- సకల సౌకర్యాలతో మోడల్ స్కూల్ నుతీర్చిదిద్ది విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే దిశగా అడుగులు.
- మోడల్ స్కూల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి చెందిన మంత్రి.
- 28 కోట్ల 45 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.



న్యూస్ 9, సెప్టెంబర్ 8, ఆందోల్ ప్రతినిధి అశోక్: ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో 20 కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రోడ్లకు శంకుస్థాపనలు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8 కోట్ల 45 లక్షలు రూపాయల వ్యయంతో బి.టి రహదారులకు శంకుస్థాపనలు. రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖామాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ ,పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగిస్తుందని, మోడల్ పాఠశాల మరియు కళాశాలకు మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. టేక్మాల్ మండలంలో విజయవంతంగా కొనసాగిన రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు పర్యటన సోమవారం టేక్మాల్ మండలంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ టేక్మాల్ మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా దానోర గ్రామంలో రూ.400.00 లక్షలు అంచనా వ్యయంతో మెదక్ జిల్లాలో కొత్తపల్లి నుండి చింతకుంట వరకు రోడ్డు ను, టేక్మాల్ ధనురా రోడ్డు 300 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పటిష్టపరుచుటకు శంఖుస్థాపన అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ఎన్ టి ఎఫ్ డి ఎఫ్ నిధులతో 5.19 కోట్ల రూపాయల వ్యయంతో ఎల్లుపల్లి తాండ మొరవని కుంట తండా యోగ్యతాండమీదుగా ఆర్ అండ్ బి రోడ్డు టు ఎల్లుపేట ఎక్స్ రోడ్ వరకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మోడల్ స్కూల్ ను పరిశీలించారు. మోడల్ స్కూల్ మౌలిక వసతులపై సంబంధిత జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఉపాధ్యాయులతో సంప్రదింపులు జరిపి, కంప్యూటర్ ల్యాబ్ వెంటనే ప్రారంభించాలని, మీకు కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు తదుపరి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 326 లక్షల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకటాపూర్ తండా వరకు బిటి రోడ్డు, రహదారులు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో నార్సింగి నుండి శంకరంపేట వరకు 1300 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, ఆర్ అండ్ బి ఈ.ఈ సర్దార్ సింగ్, పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, ట్రైబల్ వెల్ఫేర్ డి ఈ భాషా వివిధ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్, మండల మాజీ అధ్యక్షులు సుబేదార్ మాన్ కిషన్, భక్తుల కిషోర్, వ్యవసాయ శాఖకు మార్కెట్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, జిల్లా కో ఆప్షన్ నెంబర్ షేక్ మజార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్, యూసుఫ్, ఎల్లంపల్లి కిష్టయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు సేవాలాల్, రాజేష్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మహేష్ రెడ్డి, సాయి శేషు గౌడ్, తంప్లూరి లక్ష్మణ్, బొడ్మెట్పల్లి మహేష్ రెడ్డి, భరత్ కుమార్, సమీల్, బోడగట్టు శ్రీకాంత్, ఎల్లంపల్లి సంగమేశ్వర్, చల్లపల్లి శ్రీకాంత్, బక్క సిద్ధు, రాజకుమార్, సాక్షి జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు మహేష్ రాథోడ్, సిద్దు, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# చిన్న కోడెపాకలో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్య నిర్వహణ.

- పట్టించుకోని గ్రామ కార్యదర్శి..
- దోమల బారిన పడి విష జ్వరాల తో గ్రామస్తులు..
  హెల్త్ క్యాంప్ నిర్వహించాలని గ్రామస్తుల ఆవేదన...

రేగొండ, సెప్టెంబర్ 8, (న్యూస్ 9): గోరి కొత్తపల్లిమండలంలోని మేజర్ గ్రామపంచాయతీ చిన్న కొడపాక గ్రామంలో గ్రామ ప్రజలు విష జ్వరాల బారినపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో సైడ్ కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం,చెట్లు విపరీతంగా పెరగడంతో దోమలు విపరీతంగా తయారై చుట్టుపక్కల ఇండ్లలో ఉన్న ప్రజలను కాటు వేయడంతో విష జ్వరాల బారినపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ ప్రజలు ఎన్నిసార్లు గ్రామ కార్యదర్శి గాని, పై అధికారులకు గాని తెలియపరిచిన పట్టించుకోకపోవడంతో చేసేదేం లేక ప్రజలు నానా రకాల ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి కాలువలను షాప్ చేయడమే కాకుండా దోమల నివారణ మందు పిచికారి చేసి గ్రామంలో ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని కలిగించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.



# సింగరేణి ఉద్యోగులు, కుటుంబాల ఆరోగ్యానికి ప్రత్యేక యోగ శిక్షణ ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సెప్టెంబర్ 8(న్యూస్ -9): సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమాన్ని ఏరియా జీఎం ఎం. షాలేం రాజు సోమవారం ప్రారంభించారు. రుద్రంపూర్ ప్రగతివనంలో ఏర్పాటు చేసిన యోగా లాన్‌లో ఈ శిక్షణ తరగతులు ప్రతిరోజూ ఉదయం అనుభవజ్ఞులైన యోగా శిక్షకురాలు మాధురి పర్యవేక్షణలో జరుగనున్నాయి. జీఎం మాట్లాడుతూ %-% “యోగా అనేది శారీరక వ్యాయామం మాత్రమే కాదు, మానసిక స్థిరత్వానికి మార్గం. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంచి, పనితీరును మెరుగుపరుస్తుంది. ఉద్యోగుల శారీరక-మానసిక శ్రేయస్సు కోసం ఈ తరగతులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి” అన్నారు. సింగరేణి ఉద్యోగుల శ్రేయస్సు, ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించడం సంస్థ ప్రధాన లక్ష్యమని, అందరూ రోజువారీ కార్యక్రమాలలో కొంత సమయం యోగాకు కేటాయించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి మాట్లాడుతూ “ప్రస్తుత పరిస్థితుల్లో యోగా ప్రతి ఒక్కరి జీవితంలో నిత్యావసరంగా మారింది. అందుకే ప్రభుత్వాలు కూడా యోగాకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఉద్యోగులు, కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలి” అని సూచించారు.




# స్వస్త్ నారి, సశక్త్ పరివార్ అభియాన్ కార్యకమం పకడ్బందిగా అమలు.....

**– అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

- సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో కట్టుదిట్టంగా అమలు
- స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్ -09 (న్యూ9): స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో పకడ్బందిగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంసోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యా శాఖ, సంక్షేమ శాఖ, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకులాల్లోని బాలికలందరికీ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనీమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్, ఇయర్స్ స్పెషలిస్ట్, దర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ ఏ.ఎన్.సి. చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, వైద్య, ఆరోగ్య శాఖ వివిధ విభాగాల అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస్, అధికారులు, తదితరులుపాల్గొన్నారు.






# భార్యను వేదించిన భర్తకు ఏడాది జైలు శిక్ష, 500 రూపాయల జరిమానా.

**- జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ సీఐ బి,సరోజ.**

వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 8:(న్యూస్ 9): భార్యను వేదించిన భర్తకు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు 500 రూపాయల జరిమానా విదిస్తూ కోడంగల్ జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీరామ్ తీర్పు వెల్లడించినారని మహిళా పోలీసు స్టేషన్ సిఐ బి,సరోజ తెలిపారు. వివరాలలోకి వెళితే 10.08.2019 రోజున లగచెర్ల గ్రామానికి చెందిన చౌదర్ పల్లి సుజాత మహిళా పోలీసు స్టేషన్ కు వచ్చి తన భర్త మరియు, అత్త మామలు అంతా కలీసి తనను అదనపు వరకట్నం కోసం వేదిస్తున్నారని ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ జి. శ్రీకాంత్ కౌన్సెలింగ్ నిర్వహించిన పిదప కేసును నమోదు చేసి విచారణ జరిపి నేరస్తుల మీద చార్జ్ షీట్ ను దాఖలు చేసి కోడంగల్ కోర్ట్ నందు సమర్పించగా,కోడంగల్ మెజిస్ట్రేట్ కేసు యొక్క పూర్వ పరాలు పరిశీలించిన పిదప నేరస్తునికి సంవత్సరం పాటు జైలు శిక్ష మరియు, 500 రూపాయల జరిమానా విదిస్తూ తీర్పు వెల్లడించినారు.ఇట్టి కేసులో నేరస్తునికి శిక్ష పదడేవిదముగా పని చేసిన కోర్ట్ డ్యూటి ఆఫీసర్ సి. రామకృష్ణను మహిళా పోలీసు స్టేషన్ సిఐ బి. సరోజ అబినంధిం చినారు.



# యాదవ సంఘము కు డీజే సెట్ ను పంపిణీ చేసిన పరుపాటి.



న్యూస్9 రాయపర్తి సెప్టెంబర్ 8: మండల కేంద్రానికి చెందిన స్థానిక యాదవ సంఘము కమిటీ సభ్యుల వినతి మేరకు సోమవారం యాదవ సంఘము సభ్యులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్’ ఆధ్వర్యంలో డీజే సెట్ అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,యాదవ సంఘము పెద్ద మనిషి పెద్దగోళ్ళ రాజు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపూర్ గ్రామైక్య సంఘ సభ్యులను అభినందించిన కలెక్టర్.



పెద్దపల్లి, సెప్టెంబర్ 08, (న్యూస్ 9): పెద్దాపూర్ గ్రామైక్య సంఘం సభ్యులను సోమవారం కలెక్టర్ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. సంఘం అధ్యక్షురాలు డి.విజయ సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ, సెప్టెంబర్ 5న హైదరాబాద్ శిల్పారామం లో జరిగిన గురుపూజ మహోత్సవం కార్యక్రమంగా ముఖ్యమంత్రి చేతులమీదుగా వివిధ రంగాల్లో రాణించిన మహిళలకు ప్రశంస పత్రాలు సన్మానం చేయడం జరిగిందని,పెద్దపల్లి జిల్లా పెద్దాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీనరసింహ గ్రామైక్య డి. విజయ ను సీఎం సన్మానించారని,అతి తక్కువ సమయంలో ఆదర్శ పాఠశాలను ఆధునికరించడం, 2024 లోనే జిల్లాలోని అత్యధికంగా ధాన్యం సేకరించడంతో గడువులోగా స్కూల్ యూనిఫామ్ అందజేయడం సంక్షేమ పథకాల అమలు వనమహోత్సవం అక్షరాస్యతలు చురుగ్గా వ్యవహరిస్తున్నందుకు విజయకు రాష్ట్ర ప్రభుత్వం పురస్కారం అందించిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన మహిళా సంఘం ప్రతినిధికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ కాలిందిని, అడిషనల్ డి.ఆర్డి.ఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులుహా పాల్గొన్నారు.

# ఇనుగుర్తి మండలం లో కలెక్టర్ సుడిగాలి పర్యటన

- రైతులకు యూరియా అందించడం లో అవకతవకలు జరుగొద్దు.
- సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉంటూ ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు...
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



ఇనుగుర్తి సెప్టెంబర్.08( న్యూస్-9): సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఇనుగుర్తి మండలం లో సుడిగాలి పర్యటన చేశారు. మండలాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ద్వారా యూరియా పంపిణీని స్వయంగా పరిస్థితిని పరిశీలిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ జరగాలని అన్నారు. క్యూ లైన్ లలో తోపులాట జరగకుండా పోలీసు సిబ్బంది గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఇనుగుర్తి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉంటూ ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలన్నారు. సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రులోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. ఇట్టి తనిఖీ లో మండలాల ప్రత్యేక అధికారులు, ఎమ్మార్వో తరింగిణి, ఎస్ఐ మురళీధర్,వైద్యాదికారులు, తదితరులు ఉన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రానున్న ఎన్నికల్లో ముదిరాజులు సత్తా చాటాలి.

నర్సంపేట సెప్టెంబర్ 08 న్యూస్ 9: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు అత్యధిక స్థానాల్లో గెలుపొంది సత్తా చాటాలని వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి పిలుపునిచ్చారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ నర్సంపేట డివిజన్ స్థాయి సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షుడు జనుకల కొమ్మాలు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మొగిలి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు నర్సంపేట నియోజకవర్గంలో అత్యధిక స్థానాల్లో పోటీ చేసి విజయ దుందుభి మోగించాలని అన్నారు. పార్టీలకు అతీతంగా ఎన్నికల్లో నిలబడ్డ ముదిరాజ్ కులస్తులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నారై సెల్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్ జిల్లా నాయకులు గోనెల నరహరి డివిజన్ నాయకులు కీసరి వెంకటేశ్వర్ నర్సంపేట మండల అధ్యక్షుడు నూనె నరసయ్య ఈర్ల నరసింహ రాములు దుగ్గొండి అధ్యక్షుడు పల్లె రమేష్ నల్లబెల్లి అధ్యక్షుడు దామ సాంబయ్య ఖానాపురం అధ్యక్షుడు అన్నేబోయిన లింగన్న నర్సంపేట పట్టణ నాయకులు నాయిని వేణు రవికుమార్ బోల్ల స్వామి నూనె వెంకన్న పల్లె రాజు చింతల రమేష్ నూనె మల్లయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# విద్యను అభ్యసిస్తూ దేశానికి తోడ్పాటు అందించాలి.

దుగ్గొండి. సెప్టెంబర్ 08 (న్యూస్ 9): విద్యలో ప్రావీణ్యత సాధించి ఉన్నత చదువులు అభ్యసిస్తూ సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి తోడ్పాటు అందించాలని ఎంఈఓ ఎస్.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని ఈ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దుగ్గొండిలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఏ.రామస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులు "నా పాఠశాల – నాకు గర్వ కారణం" అని ప్రతిజ్ఞ చేసి అనంతరం ర్యాలీగా గ్రామ ప్రధాన వీధులలో ప్రదర్శన నిర్వహించారు. గ్రామ కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి ప్రజలకు అక్షరాస్యత ప్రాముఖ్యత, చదువు ద్వారా కుటుంబం – సమాజం – దేశ అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, సుశీల, సంధ్యారాణి, ఐలయ్య, కిరణ్ కుమార్, అహ్మద్, కరుణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రాబోతున్న స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలి.

**- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్.**

వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 8, (న్యూస్ 9): సోమవారం జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లోని ఛాంబర్లో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా,జిల్లాలో 2025, జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి ఓటరు జాబితాననుసరించి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగింది.అలాగే పోలింగ్ బూత్ ల జాబితా, పోలింగ్ కేంద్రాల విషయం ఏవేని అభ్యంతరాలు ఉన్నట్లు అయితే తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలోని 594 గ్రామ పంచాయతీలలో 5058 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు . జిల్లాలో 6,98,478 ఓటర్లు నమోదు అయ్యారని, ఇందులో 343672 మంది పురుషులు, 354790 మంది మహిళలు, 16 మంది ఇతర ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీపీఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.



# జిల్లాలో భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను అన్ని మాడుల్స్ లో పరిశీలించి పూర్తి చేయ్యాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తహసిల్దార్లకు ఆదేశం.

వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 8:(న్యూస్ 9): సోమవారము కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అన్ని మండలాల తహసిల్దార్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సు లో అయన మాట్లాడుతూ,జిల్లాలో రెవెన్యూ సదస్సుల ద్వార వచ్చిన దరఖాస్తులను పూర్తి స్తాయిలో పరిశీలించి, డేటా ఎంట్రి చేయ్యాలనీ, గ్రామాలవారిగా రైతుల నుండి తీసుకున్న ప్రతి దరఖాస్తులకు సంబంధించి సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన పెండింగ్ దరఖాస్తులను పరిష్కారంకు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ లను ఆదేశించారు.రెవెన్యూ సదస్సులు, భూభారతిలో వచ్చిన అప్లికేషన్లను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, రిజెక్ట్ అయిన అప్లికేషన్లు, పరిష్కరించిన అప్లికేషన్లు, పెండింగ్లో ఉన్న అప్లికేషన్ల వివరాలను మండలాల వారీగా సంబంధిత మండల తహశీల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క అప్లికేషన్ ను పెండింగ్ లో పెట్టకుండా వెంటనే పూర్తి చేయాలని తహశీల్దార్ లను ఆదేశించారు. రేషన్ కార్డు కోసం వచ్చిన దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి అర్హత కలిగిన వారికే రేషన్ కార్డు వచ్చేలా చూడాలని, ఏట్టి పరిస్థితిలో అర్హత లేని వారికీ రేషన్ కార్డు వెళ్ళకుండా చూడాల్సిన బాధ్యత తహసిల్దార్లదేనని సూచించారు. ఈ సమావేశంలో, డి ఆర్ ఓ మంగ్లీ లాల్ ,సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్ డి ఓ వాసుచంద్ర , అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.




# బీసీ రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

**- తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు.**

హైదరాబాద్ /స్టేట్ బ్యూరో ( న్యూస్ -9): బీసీ రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపి చీఫ్ రామచందర్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్ కు లేదన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన రూ.3వేల కోట్లు ఆగిపోయాయని చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు రాజ్నాథ్ సింగ్ వస్తున్నారని, అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.



# అర్చరీ గోల్డ్ మెడల్ విన్నర్ చికిత

- ఒలంపిక్స్ లో పథకం లో సాధించేలా.
- శిక్షణ అందిస్తాం-ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి.



పెద్దపల్లి,సెప్టెంబర్08,(న్యూస్ 9): హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నివాసంలో. పెద్దపల్లి జిల్లా,నియోజకవర్గం ఎలిగేడు మండలం, సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత కెనడాలో జరిగిన మహిళా ఆర్చరీ 25 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో బంగారు పతకం(గోల్డ్ మెడల్) సాధించింది.అర్చరీ లో బంగారు పథకం సాధించిన తొలి మహిళా గా రికార్డు సృష్టించిన చికిత సోమవారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసం లో పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంటవిజయ రమణా రావు తో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చికిత ను అభినందించి, శాలువ తో సత్కరించి, నంది ప్రతిమ ను అందజేశారు.అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ చికిత ఒలంపిక్స్ లో పతకం సాధించేలా ప్రభుత్వం తరపున పూర్తి శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచల రాజేందర్ రావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరుకు రెండువైపులా ఏకకాలంలో కరకట్టలు నిర్మించండి.

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



హైదరాబాద్ / స్టేట్ బ్యూరో (న్యూస్ -9): మున్నేరు ముంపు బాధితులకు ఇబ్బంది లేకుండా కరకట్టలు నిర్మించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ శాఖలు, ఏజెన్సీల సమన్వయంతో కరకట్టలు నిర్మించాలన్నారు. నీటిపారుదల, ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఖమ్మం మున్నేరు కరకట్టల నిర్మాణం, కేబుల్ వంతెన నిర్మాణాలపై ఆరా తీశారు. వచ్చే ఏడాది ఏప్రిల్ చివరి నాటికి కేబుల్ వంతెన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రూ.180 కోట్ల వ్యయంతో కేబుల్ వంతెన నిర్మాణం, రూ.690 కోట్లతో మున్నేరు కరకట్టల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మున్నేరుకు రెండువైపులా ఏకకాలంలో కరకట్టలు నిర్మించాలన్నారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్యకి ఘనంగా పుట్టినరోజు వేడుకలు



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం (న్యూస్9): మహబూబాబాద్ జిల్లా య్యారంలిమండలో.8/9/2025,,,,నా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య పుట్టినరోజు సందర్భంగా ఇల్లందులోని క్యాంప్ కార్యాలయలో ఎం. ల్.ఏ. ని కలిసి శాలవాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బయ్యారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు,